నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
గురువారం | 19 సెప్టెంబర్ 2024 | పేజీలు 10

## తిరుమలలో ఘనంగా మాదిరి బ్రహ్మోత్సవ గరుడసేవ

**తిరుమల, మేజర్‌న్యూస్:** ఈ ఏడాది అక్టోబర్ 4 నుండి 12వ తేదీ వరకు శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు జరుగనున్న నేపథ్యంలో బుధవారం సాయంత్రం పౌర్ణమి సందర్భంగా టీటీడీ మాదిరి గరుడ సేవను నిర్వహించింది. సాధారణంగా ప్రతి ఏడాదీ బ్రహ్మోత్సవ ఏర్పాట్లను సమీక్షించుకునేందులో భాగంగా టీటీడీ మాదిరి బ్రహ్మోత్సవ గరుడసేవను నిర్వహించడం ఆనవాయితీ. రాత్రి 7 నుండి 9 గంటల నడుమ జరిగిన ఈ గరుడ సేవలో టీటీడీ ఈఓ శ్యామల రావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, సివిఎస్ఓ శ్రీధర్‌లతో కలిసి నాలుగు మాడవీధుల్లో భద్రత, తాగునీరు పంపిణీ, అన్నప్రసాద వితరణ, శ్రీవారిసేవకుల సేవలు, ప్రవేశ నిష్క్రమణ మార్గాలు, ఇతర ఇంజినీరింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. శ్రీవారి గరుడ వాహనం ముందు గజరాజులు ఠీవిగా నడుస్తుండగా చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఉత్సవం కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా హారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీవారి ఆలయ డిప్యూటీవో లోకనాథం, ఈఈ సుబ్రహ్మణ్యం, వీజీవోలు సురేంద్ర, రామ్ కుమార్ ఇతర విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## వానమ్మా... రావమ్మా...

**చినుకు కోసం రైతన్న ఎదురు చూపులు.. వర్షాభావంతో రైతుల్లో టెన్షన్**

**సాగుపై నీలినీడలు... పదిరోజులుగా పత్తాలేని వానలు**

**మెట్ట రైతుల్లో ఆందోళన... మరో వారం జాప్యమైతే రైతుకు నష్టమే**

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** వానమ్మ..వానమ్మ..వానమ్మా.. ఒక్క సారైనా వచ్చిపోవమ్మా.. అంటూ తిరుపతి జిల్లా, చిట్టమూరు మండలంలోని రైతన్నలు వేడుకుంటున్నారు. పది రోజులుగా వరుణుడు పత్తాలేక పోవడంతో ఆకాశం వంక ఆశతో రైతులు ఎదురు చూస్తున్నారు. గతేడాది మాదిరిగా ముందుగానే పలకరించిన తొలకరితో విత్తనాలు వేసుకుందామనుకున్న కర్షకులు ఇప్పుడు వర్షాల కోసం ఎదురు చూస్తున్నారు.మరో వారం రోజులు ఇలాగే ఉంటే ఇప్పటి వరకు వేసిన విత్తనాలు భూమిలో కలిసి పోతాయన్న బెంగ కొంత మంది మెట్ట రైతుల్లో నెలకొంది. రుతు పవనాలు విస్తరించిన తర్వాత కూడా ముఖం చాటేస్తున్న మేఘం రైతులను నిలువునా కుంగదీస్తోంది. మరోవైపు వేసవిని తలపించేలా ఎండ తీవ్రత కొనసాగుతూనే ఉంది. వడ గాలులు వీస్తున్నాయి. ప్రారంభంలో వర్షాలు కురిసినా ఆ తరువాత జాడలేకుండా పోయాయి. ప్రస్తుతం అసలు వర్షమే లేకపోవడంతో



వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టక పోవడం శోచనీయం. ఇప్పటికే జోరుగా పడాల్సిన వానలు సెప్టెంబర్ రెండో వారం గడిచినా వరుణుడు కరుణించడం లేదు. ప్రజలకు మళ్లీ వేసవికాలం గుర్తొస్తోంది. దీంతో సాధారణ ప్రజల కంటే రైతన్నల పరిస్థితిలు

మిగతా 2లో

## అగ్రిగోల్డ్ భూములు...

● కోట్ల రూపాయల విలువైన భూములు స్వాహా

● నిద్ర మత్తులో అధికారులు

# నాయుడు మయం..!

**అధికారులను బెదిరించడంలో అతనికి సాటిలేరు మరొకరు**

**రెవెన్యూ రికార్డులను తారుమారు చేయడంలో ఘనుడు భూ కుంభకోణ అధిపతి**

**నకిలీ పేర్లతో రిజిస్ట్రేషన్లు**

**సూళ్లూరుపేట /దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:**

భూములను మార్చి ప్రభుత్వ రెవెన్యూ రికార్డులో ఉన్నవి లేనట్లు, లేనివి ఉన్నట్లు సృష్టించి భూములను అమ్మడంలో మహా చాణ్యకుడు. అసలైన పేదవారి పేర్లు మార్చి తప్పుడు రిజిస్ట్రేషన్ చేసి ఆపై ఆ పొలాలను మరల రెండవసారి రిజిస్ట్రేషన్లు చేసి భూ కుంభకోణ అధిపతిగా చలామణి అవుతున్నాడు. పేదవాడి మీద ఉన్న భూమిని వాడికి తెలియకుండానే మరొకరు పేరు మీద మార్చి అమ్మేశాడు. గ్రామంలో రోడ్లు, స్మశానం, ప్రభుత్వ భూములు, తదితర భూములు కూడా అవలీలగా రికార్డులను మార్చేసి కోట్ల రూపాయలను దోచుకున్నాడు. ఇతను భూమిపై ఉన్నవే కాదు చంద్ర మండలంపై ఉన్నవి కూడా క్షణాల్లో రిజిస్ట్రేషన్ చేయగల సమర్థుడు. అధికారులకు భూ కుంభకోణ అధిపతి అందించే లంచలాకు కక్కుర్తి పడి ఇష్టరాజ్యాంగా ఒకే సర్వేనెంబర్ గల పొలాలని పదుల సార్లు రిజిస్ట్రేషన్ చేసిన సంఘటనలు తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం అక్కరపాక గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.

**భూ కుంబకర్ణుడు...** తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం తనియాలి పంచాయితీ ' కొత్త కండ్రిగ గ్రామానికి చెందిన ఓ రియల్టర్ తమ తెలివి తేటలు ఉపయోగించి ప్రభుత్వ ఆధీనంలో ఉన్న అగ్రిగోల్డ్ భూములకు సంబంధించిన రికార్డులను తారుమారు చేసి కోట్ల రూపాయలను



స్వాహా చేశాడు. ఇప్పుడు మరల మరోసారి భూ మాయగాడు మరో కుంభకోణానికి ప్రత్యేక ప్రణాళికలను

మిగతా 2లో

## పీఎంఏవై లక్ష్యాలను పూర్తి చేయండి

**ఉపాధి హామీ పథకం కింద పని దినాలను వినియోగించి ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి**

**చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం 28న మన ఇల్లు–మన గౌరవం పేరిట వివిధ దశల్లో అసంపూర్ణంగా ఉన్న ఇండ్ల నిర్మాణాల పూర్తికి చర్యలు చేపడుతూ కార్యక్రమంను ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ గృహనిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లాసచివాలయంలోని సమావేశపు మందిరంలో వీడియోకాన్ఫెరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ ప్రధాన మంత్రి ఆవాస్ యోజనా పథకం కింద జిల్లాకు కేటాయించబడ్డ ఇండ్ల పురోగతిపై మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, హౌసింగ్ ఈఈ, డీఈ, ఎఈలు, గృహనిర్మాణశాఖ పీడీ

మిగతా 2లో

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పవిత్రోత్సవాల్లో అపశృతిలా

**దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆందోళన**



వివరాలు 5లో



## సీఎం, మంత్రులను కలిసిన సుగుణమ్మ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను తెలుగుదేశం పార్టీ తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి మన్నూరు సుగుణమ్మ బుధవారం వేర్వేరుగా కలిశారు. అనంతరం వారి ఇరువురిని ఘనంగా సత్కరించి, నామినేటెడ్ పదవులలో తనకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కీర్తి కిరణ్ పాల్గొన్నారు.



## చెంబేడులో నీలకంఠేశ్వరునికి పూజలు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని చెంబేడు గ్రామంలో వెలసి ఉన్న నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. నూతనంగా స్థాపించబడిన ఆలయం నందు నీలకంఠేశ్వర స్వామి విగ్రహ పునఃప్రతిష్ట జరిగి బుధవారంతో 41రోజు పూర్తయిన సందర్భంగా ఆలయంలో మండల పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. చెంబేడు గ్రామానికి చెందిన వైస్ ఎంపిపి బెల్లపు వెంకటరాఘవ రెడ్డి వారి దంపతులు ఇద్దరు కలిసి స్వామి వారికి హోమం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందుకొన్నారు. ఈ కార్యక్రమంలో పురోహితులు రాజ్ వైదేశ్వరన్ శర్మ, గ్రామస్తులు శ్రీపురం మునిరాజ పాల్గొన్నారు.



## ఘనంగా ప్రపంచ మేదర దినోత్సవం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్థానిక పట్టణంలోని మేదర సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జరుపుకునే ప్రపంచ మేదర దినోత్సవాన్ని సెప్టెంబర్ 18వ బుధవారం చెన్నై బెంగళూరు జాతీయ రహదారిలోని ఎంబిటి రోడ్డు పక్కన ఉన్న బొంగుల డిపో దగ్గర మేదర దినోత్సవాన్ని ఎంతో వైభవంగా నిర్వహించుకున్నారు. ఒక పండగ లాగా జరుపుకోవడం మేదర సంఘం సభ్యుల చేసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా మేదర సంఘం అధ్యక్షుడు వూటకోట వెంకటరమణ, పోలే పల్లి శ్రీనివాసులు, కంచం రామచంద్ర, తమ్మినేని శ్రీకాంత్,వి.మునస్వామి, కనికరంశివ, కనికరం కుమార్, మీనమ్మ,మంజులమ్మ, విజయ, మల్లిక, గౌరమ్మ, మేదరసంఘం సభ్యులు లాతోపాటు అలాగే మేదర్లు అంటే వెదురుతో తయారు చేసే బుట్టలు, తట్టలు, చాటలు విసనకర్రలు, అల్లుకొని పట్టణాలు పల్లెలు తిరిగి తిరిగి అమ్ముకోవడం జరుగుతుంది. ప్లాస్టిక్ వద్దు వెదురు వస్తూనే ముద్దు అన్నారు.



## మండల అభివృద్ధిపై సమీక్షా సమావేశం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో బుధవారం అధికారులతో తెలుగుదేశం నాయ కులు అభివృద్ధిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టి మండలాధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి, యువనాయకుడు ప్రదీప్ రాజు, గిరిరాజు, విజయ భాస్కర్ రెడ్డి, బాబు నాయుడు, ఘణి, వెంకటప్ప పాల్గొన్నారు.



## లలిత కళలపై వర్క్‌షాప్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని సంగీత, నృత్య లలిత కళల విభాగంలో రెండు రోజులపాటు జరిగే వర్క్ షాప్ బుధవారం ప్రారంభమైంది. మొదటిరోజు పద్మశ్రీ డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ ఎండోమెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ ఆర్ఎన్ఎస్ శైలేశ్వరి, ప్రొఫెసర్ వాణి అతిథులుగా పాల్గొన్నారు. డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ అరుదైన రచనలను మండపాక శారద విద్యార్థినులకు నేర్పించారు. వీరు జతిస్వరం, వర్ణము, అరుదైన రాగమైనటువంటి లవాంగి, సుచరిత్రం రాగాలలో రచనలను నేర్పించారు. ముఖ్య అతిథి ప్రొఫెసర్ వాణి ఇలాంటి కృతులను నేర్చుకోవడం వల్ల మరుగున పడినటువంటి రచనలన్నీ బయటకు రావడం జరుగుతుందని ఇవి విద్యార్థులకు మంచి సదవకాశం అని పేర్కొన్నారు.



## మాదక ద్రవ్యాలు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఎస్పీ ఉత్తర్వులు మేరకు శ్రీకాళహస్తి డిఎస్పి నరసింహమూర్తి పర్యవేక్షణలో మాదకద్రవ్యాలు, మహిళలపై జరిగే నేరాలు, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలు మీద అవగాహన కార్యక్రమం కోసం 2కె రన్ నిర్వహిస్తామని శ్రీకాళహస్తి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. 6 గంటలకు మొదటగా శ్రీకాళహస్తి పట్టణం, ది స్కూల్ గ్రౌండ్ నుంచి ప్రారంభమై అక్కడనుండి వీఎంసీ సర్కిల్- బేరివారి మండపం- జలవినాయకుడు సర్కిల్- పొన్నాలమ్మ టెంపుల్ -ఏపీ సీడ్స్ మీదుగా స్కిట్ కాలేజీకు చేరుకోవడం జరుగుతుందని శ్రీకాళహస్తి పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు.

# అగ్రిగోల్డ్ భూములు.. నాయుడు మయం..!

(మొదటిపేజీ తరువాయి)



సిద్ధం చేసుకుని అగ్రిగోల్డ్ భూములను స్వాధీనం చేసుకుని ఆ భూములను చదును చేస్తున్నా రెవిన్యూ అధికారులు మాత్రం మౌనంగా ఉండి పోవడంతో పలువురు పలు రకాలుగా విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదంతా దొరవారి సత్రం మండలం అక్కర పాక రెవిన్యూ పరిధిలో 2008 ‘2009 సంవత్సరంలో ఓ క వ్యక్తి రియల్ ఎస్టేట్ వ్యాపారిగా వ్యవహరించి రైతుల నుంచి అగ్రిగోల్డ్ సంస్థకు సుమారు 11 వందల ఎకరాల పైన రైతుల వద్ద నుంచి అమ్మించాడు. ఈ యొక్క అమ్మకాలలో కొంత మంది రైతులకు తెలియకుండానే వారి భూములకు నకిలీ పత్రాలు సృష్టించి ఆ సంస్థకు అమ్మి కోట్ల రూపాయలు దోచుకున్నాడు ‘ అగ్రిగోల్డ్ సంస్థ దివాళా తీయడంతో ఆ భూములను 2012లో ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే అయితే 2015 -2016లో అధికారులను బురిడీ కొట్టించి కోట్లు రూపాయలు విలువ చేసే 5.96 ఎకరాలు భూమిని తిరిగి రియల్ వ్యాపారి బందువుల పేర్లతో రిజిస్ట్రేషన్ చేయించుకున్న అపర చాణక్యుడు

**రెవిన్యూ రికార్డులు తారుమారు...** అక్కర పాక రెవిన్యూ పరిదిలో సర్వే నెంబరు 101-11 నుండి 19 వరకు ఉన్న ప్రభుత్వ భూమిలో 3.87 సెంట్లు భూమికి సంబందించి నకిలీ పత్రాల సృష్టించిన ‘సృష్టి కర్త ఆ భూములను కూడ అమ్మేసిన భూ మాయగాడు ఇంత జరుగు తున్న సంబందించిన అధికారులు పై పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మాయ మాటలతో భూములను మింగేశాడు....** దొరవారి సత్రం మండల పరిధిలోని పోలిరెడ్డి పాలెం గొల్లపాలెం అక్కర పాక గ్రామాల్లోని రైతులకు చెందిన 10 ఎకరాల భూమికి సంబందించి నకిలీ పత్రాల సృష్టికర్త అదే విధంగా మాయ చేసి కోట్లు రూపాయలు కొల్లగొట్టాడు అంతే కాకుండా మళ్ళి అగ్రిగోల్డ్ భూ ములపై కన్ను పడింది మరలా ఆక్రమించేందుకు సిద్ద పడుతున్నట్లు తెలుస్తోంది . ఇంత జరుగుతున్న ప్రభుత్వం స్వాధీనంలో ఉన్న అగ్రిగోల్డ్ సంస్థ భూములను రెండో దఫా రిజిస్టేషన్ చేసుకుని ఆనందంగా ఉంటే సంబందించిన రెవిన్యూ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండంపై ఆయా గ్రామాలలోని రైతులు ఇప్పటికైనా ఆలాంటి వ్యక్తిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని చట్టం పై ప్రభుత్వంపై నమ్మకం కలిగేలా ఆ శాఖ అధికారులు న్యాయం వైపు చూసి మోసపోయిన రైతులకు న్యాయం జరిగేలా చూడాలని కోరుకొంటున్నారు.

## వానమ్మా..రావమ్మా..

(మొదటిపేజీ తరువాయి)

ఆందోళన కలిగిస్తున్నాయి. తొలకరి వానలకు మెట్ట రైతులు పొలాన్ని దుక్కి దున్ని చదును చేసుకుంటారు. మృగశిర కార్తెతో ముల్లోకాలు చల్లబడగా, ఉత్తరకార్తెలో సాగుకు రైతన్న సమాయత్తమవుతాడు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో సాగు వెనక్కి వెళ్ళనుంది. ఇప్పటికే మండలంలోని ఎల్లసిరి, ఈశ్వరవాక, బురదగాలి,మల్లాం పలు పంచాయితీలలో మొత్తం మెట్ట రైతాంగం సాగు విస్తీర్ణంలో సగం వరకు విత్తనాలు వేశారు. దుక్కి, కూలీలు, విత్తనాలకు ఎకరంకు రూ.7వేలకు పైగా ఖర్చు చేసినట్లు తెలిపారు. ఇంకో వారం రోజుల్లో వర్షాలు కురవకపోతే ఇప్పటివరకు పెట్టిన పెట్టుబడి పూర్తిగా నష్ట పోతామన్నారు. మరో వైపు ఆరుతడి పంటలకు సరిపడా సాగు నీరు లేకపోవడంతో వాణిజ్య,వ్యాపార పంటల రైతాంగం సైతం నష్టపోయే అవకాశం ఉందని వాపోయారు.



విజయవాడ పరిసర ప్రాంతాల్లో వర్షాలు, వరదలతో జన జీవనం అస్తవ్యస్తమై ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితు లు ఒకవైపు,చినుకు జాడ లేక వర్షాభావంతో సాగుపై నీలి నీడలు కమ్ముకున్న పరిస్థితి ఇక్కడ దాపురించడంపై పగబట్టిన పకృతి కరుణించి వానమ్మా.. రావమ్మా.. అంటూ రైతన్నలు వేడుకుంటున్నారు.

## పీఎంఏవై లక్ష్యాలను పూర్తి చేయండి

(మొదటిపేజీ తరువాయి)

పద్మనాభంతో కలసి సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 28న కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజనా పథకం క్రింద మంజూరైన ఇండ్లలో అసంపూర్ణం గా ఉన్న ఇండ్ల నిర్మాణాల పూర్తికి మన ఇల్లు- మన గౌరవం పేరిట కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు ఇందుకు సంబందిత అధికారులందరూ సన్నద్ధం కావాలన్నారు. ప్రతి ఇంటి నిర్మాణం పూర్తికి ఉపాధి హామీ పథకం కింద 90 రోజులు పని దినాలను కేటాయించడం జరిగిందని దీన్ని వినియోగించుకొని ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జిల్లాకు 77,366 మంజూరు కాగా అందులో ఇప్పటి వరకు 47,324 ఇండ్లు పూర్తి కావడం జరిగినదని మిగిలిన ఇండ్లు వివిద దశల్లో కలవన్నారు. వివిద దశల్లో నిర్మాణాలు పూర్తయిన వాటి బిల్లులను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలన్నారు. ఉపాది హామీ పథకం కింద మండలానికి కేటాయించిన పని దినాలను వినియోగించి ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని తెలిపారు. ఎంపిడిఓలు, మునిసిపల్ కమిషనర్లు హౌసింగ్ లేఔట్‌లలో పర్యటించి లబ్ధిదారులతో మాట్లాడి అసంపూర్ణంగా ఉన్న ఇండ్ల నిర్మాణాల పూర్తికి దృష్టి పెట్టాలన్నారు. ఆర్థిక పరంగా సమస్యలు ఉన్నట్లయితే స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు మంజూరు చేయించాలని లేఔట్‌లలో ఇండ్ల నిర్మాణాల పూర్తికి అధికారులు ఎదుర్కొంటున్న ఇసుక, ఇతర సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని రావడం ద్వారా సమస్య పరిష్కారానికి అవకాశం ఉంటుందని, గృహ నిర్మాణాలకు సంబంధించి ఇసుకకు ఎటువంటి ఇబ్బంది లేదన్నారు. మండలాలు, మునిసిపాలిటీల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను, పురోగతిని సమీక్షించారు.

## పెద్ద బాలశిక్ష పుస్తకాలు పంపిణీ

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు, గంగవరం మండలాల్లోని పాఠశాలలకు తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో కోలమాసనపల్లె ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈశ్వర్ ప్రసాద్, ముద్రించిన పెద్దబాలశిక్ష పుస్తకాలను ఉచితంగాపంపిణీ చేశారు. బుధవారం జరిగిన ఉపాధ్యాయ కేంద్ర సమావేశంలో జిల్లా కమ్యూనిటీ మొబలైజింగ్ అధికారిని ఉదయలక్ష్మిచేతులు మీదుగా పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ పెద్ద బాలశిక్ష పుస్తకం విజ్ఞాన సర్వస్వం లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్ష కార్యదర్శులు పి.తులసి నాదం నాయుడు, పుష్ప మండల విద్యాశాఖ అధికారి వేణుగోపాల్ రెడ్డి, శ్రీనివాసులు, లీలారాణి, బాల సుందరం, ప్రధానోపాధ్యాయులు, విజయ్ కుమార్, భాస్కర్ యాదవ్, గణపతి నాయుడు, నేతాజీ పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేకి డీపీఓ సత్కారం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఇటీవల జిల్లా రవాణా శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన మురళీమోహన్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులును ఘనంగా సత్కరించారు. ఈ మేరకు గురువారం డిటిఓ మురళీమోహన్ బుధవారం ఎమ్మెల్యే నివాసంలో ఆయనకు పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం, రాష్ట్ర రవాణా శాఖ సభ్యులు సునీల్ చక్రవర్తి పాల్గొన్నారు.



## ఉద్యోగులను టార్గెట్లతో వేధించడం సరికాదు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పోస్టల్ ఉద్యోగులను అసాధారణ టార్గెట్లతో వేధించడం సరికాదని, దీనిపై పోస్టల్ ఉద్యోగులందరూ సమిష్టి పోరాటానికి సిద్ధమయ్యామని ఏఐపిఈయూ గ్రూప్–సి ప్రెసిడెంట్ మురళి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు విజయవాడ పోస్టల్ సర్కిల్ పోస్టల్ యూనియన్స్ పిలుపు మేరకు అసాధారణ టార్గెట్లతో వేధించటంపై తిరుపతి డివిజనల్ కార్యాలయం ఎస్ఎస్‌పికి మెమోరాండం ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐపిఈయూ గ్రూప్–సి డివిజనల్ ప్రెసిడెంట్ వై.శేషాద్రి, డివిజనల్ సెక్రటరీ జె.మధన మోహన్ రెడ్డి, ఏఐజిడిఎస్ డివిజనల్ సెక్రటరీ కె.నాగయ్య, శ్రీకాళహస్తి బ్రాంచ్ జిడిఎస్ సెక్రటరీ జి.సత్యనారాయణ పాల్గొన్నారు.



## వరద బాధితులకు ఆర్ఎంపీల ఆర్థిక సాయం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి శాసనసభ్యులు పిలుపు మేరకు విజయవాడ వరద బాధితులకు ఆర్ఎంపీలు 51,116 ఆర్థిక సాయం చేశారు. ఈ సొమ్మును బుధవారం శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డికి అందించారు. మనవతా దృక్పథంతో వరద బాధితులను ఆదుకోవడంలో ముందుకొచ్చిన ఆర్ఎంపీలను శాసనసభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ తిరుపతి జిల్లా కార్యదర్శి దేగ ఏడుకొండలు, శ్రీకాళహస్తి డివిజను అధ్యక్షులు మోహన్, కార్యవర్గ సభ్యులు వీరయ్య, శివశంకర్, రామ్మూర్తి, రాంబాబు, భాషా, సురేష్ రెడ్డి, రాజేంద్ర, మనోజ్, వెంకటేశులు, ప్రసాద్, రవి తదితరులు పాల్గొన్నారు.





## ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** వేపచెట్టుకు ఉరేసుకుని వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని శిరసనంబేడు రాజుపాలెం వద్ద బుధవారం చోటు చేసుకుంది. స్థానికుల సమాచారం అందుకున్న నాయుడుపేట రూరల్ సీఐ సంగమేశ్వర్ రావు ఘటనా స్థలానికి చేరుకొని మృత దేహాన్ని పరిశీలించారు. సీఐ తెలిపిన వివరాలు మేరకు విజయనగరం జిల్లా నర్సిపురం ప్రాంతానికి చెందిన గంగునాయుడు కుమారుడు చంద్రశేఖర్ గత కొంత కాలంగా మెగా కంపెనీలో పనిచేస్తున్నాడు. అయితే భార్య భర్తల మధ్య వివాదాల వల్లే ఆమె పుట్టింటికి వెళ్ళిపోవడంతో ప్రతి రోజు ఫోన్‌లో గొడవలు పడేవాడని, మద్యం కూడ నిరంతరం సేవించి విధులకు సక్రమంగా హాజరు కావడం లేదని అతనితో పని చేసే తోటి కార్మికులు తెలియచేసారు. మృతదేహన్ని పరశీలించిన సీఐ సంగమేశ్వర్ రావు మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్ఐ మునస్వామి తెలిపారు.

## వరద బాధితులకు నారాయణ విద్యాసంస్థల విరాళం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తమ్ముడు చిత్తూరు జిల్లా నారాయణ విద్యాసంస్థల విద్యార్థులు విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.27,01,760లను విరాళంగా ఇచ్చారు. నారాయణ విద్యా సంస్థల డీజీఎం కొండల రావు ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌కు విరాళం చెక్కును అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ కష్టంలో ఉన్నవారికి సహాయపడాలని ఉద్దేశంతో విద్యార్థులు అందించిన సేవ దృక్పథంతో గొప్ప విషయం అన్నారు. తమ తల్లిదండ్రుల వద్ద నుండే కాక, ఇతరుల నుండి కూడా చందాలు సేకరించి, ఇంత పెద్ద మొత్తాన్ని విరాళంగా ఇవ్వడం చాలా గొప్ప విషయమని పేర్కొంటూ విద్యార్థులను, వారిలో స్ఫూర్తి కలిగించిన అధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల డీన్లు, ఏ.జీ.యంలు ప్రిన్సిపాల్స్‌లు పాల్గొన్నారు.




## తహసీల్దార్ కార్యాలయం ప్రజలకు అందుబాటులో ఉంచాలి

### చిత్తూరు టీడీపీ రూరల్ మండల నాయకులు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు రూరల్ తహసీల్దార్ కార్యాలయాన్ని మండల ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాదరికి టిడిపి రూరల్ మండల నాయకులు, చిత్తూరు టిడిపి జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ చిత్తూరు రూరల్ మండల తహసీల్దార్ కార్యాలయంను, ఇంతకు మునుపు ఉన్న తహసీల్దార్ కార్యాలయం నుంచి గిరింపేటలో గల పాత జిల్లా కలెక్టరేట్‌కు తరలించే ప్రయత్నం చేస్తున్నారని వచ్చిన ముందస్తు సమాచారం మేరకు, చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరిని కలిసి చిత్తూరు రూరల్ మండలం తహసీల్దార్ వారి కార్యాలయం ప్రస్తుతం తాసిల్దారు కార్యాలయం ఉన్న పరిసర ప్రాంతంలోనే ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసేమన్నారు. కావున పాత చిత్తూరు ఆర్డీవో కార్యాలయం, పాత డిపిఓ పరిసరాల్లో రూరల్ మండలం తహసీల్దార్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయవలసిందిగా విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు రూరల్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శశికర్ బాబు, చిత్తూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాజా, చిత్తూరు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఎం.కుమార్, చిత్తూరు మండలం రైతు ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ నాయుడు, చిత్తూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి కందస్వామి, ఇతర టిడిపి నాయకులు కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు.



## వేడుకగా మహా చండీ హెూమం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పౌర్ణమిని పురస్కరించుకొని శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో బుధవారం మహా చండీ హెూమం వేడుకగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయంలో అమ్మవారి మూలవిరాట్‌కు అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వేదికపై అమ్మవారి ఉత్సవమూర్తిని కొలువుతీర్చి మహా చండీహెూమం చేపట్టారు. ఉదయం 8.45 గంటలకు ప్రారంభమైన అమ్మవారి మహా చండీహెూమం 11.45గంటలకు చేపట్టిన పూర్ణాహుతితో పరిసమాప్తమైంది. అమ్మవారి మహా చండీహెూమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. అర్చక పండితులు వేద మంత్రోచ్ఛరణల నడుమ మహా చండీహెూమం శాస్త్రోక్తంగా సాగింది. హెూమంలో పాల్గొన్న భక్తులకు పసుపు, కుంకుమ, దారం, గాజులు, అమ్మవారి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ కె.మమత, అర్చకులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



## కర్ణాటక మద్యం స్వాధీనం... వ్యక్తి అరెస్ట్

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పెద్దపంజాణి మండలం కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో మండలంలోనికి అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుండి ద్విచక్ర వాహనం టతో పాటు కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పెద్దపంజాణి ఎస్ఐ సహదేవి తెలిపారు. పోలీసు ఉన్నతాధికారుల ఉత్తరువుల మేరకు కర్ణాటక మద్యం అక్రమంగా తరలిస్తున్నారననే ఖచ్చితమైన సమాచారం మేరకు రాజుపల్లె చెక్పోస్ట్ వద్ద మండలంలోని కొలతూరు గ్రామపంచాయతీ గల్లావారి పల్లి గ్రామానికి చెందిన లేట్ కృష్ణప్ప కుమారుడు శ్రీరాములు హెూండా డియో ద్విచక్ర వాహనంపై 1008 కర్ణాటక మద్యం టెట్రా పాకెట్లను, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని ముద్దాయి మీద కేసు నమోదు అతనిని రిమాండ్‌కు పంపినట్లు ఆమె తెలిపారు.



## ఎట్టకేలకు వీధిలైట్లు ఏర్పాటు

### సూర్య కథనానికి స్పందన

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని చారాల గ్రామ పంచాయతీ చారాల యస్సి కాలనీలో వీధిలైట్లు మలగడం లేదని గత రెండురోజుల క్రితం "అంధకారంలో యస్సి కాలనీ" అనే శీర్షిక ప్రచురితమైన విషయం తెలిసినదే. అయితే ఈ సమస్య పైన చారాల సర్పంచ్ విజయ కుమారి స్పందించి, రెండు రోజులలో వీధిలైట్లను ఏర్పాటు చేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ సమస్యను వెంటనే పరిష్కరించిన సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.



## ప్రత్యేక మొక్కల పోషకాహార ఉత్పత్తులు విడుదల

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** డిసిఎం శ్రీరామ్ లిమిటెడ్యొక్క విభాగం, శ్రీరామ్ ఫార్మ్ సొల్యూషన్స్, తమ నూతన పంట రక్షణ స్పెషాలిటీప్లాంట్ న్యూట్రిషన్ ఉత్పత్తులను విడుదల చేసింది. ఆంధ్ర ప్రదేశ్‌లోని హెూటల్ మినర్వాగ్రాండ్, విజయవాడలో ఈ కార్యక్రమం జరిగింది. తన క్రిమిసంహారక పోర్ట్‌ఫోలియోను బలోపేతం చేయడానికి, ప్రపంచంలో ఆవిష్కరణలతో రాణిస్తున్న కంపెనీల భాగస్వామ్యంతో కలిసి శ్రీరామ్ సైషో, శ్రీరామ్ క్రోన్, శ్రీరామ్ ట్రెక్టర్‌లను విడుదల చేసింది. ఈ శక్తివంతమైన క్రిమిసంహారకాలు వరుస పంటలు ఉద్యాన పంటలలోఎక్కువగా కనిపించే రసం పీల్చే ఆకు నమిలే పురుగుల నుండి మెరుగైన పంట రక్షణను అందించడానికి పేటెంట్ పొందిన సాంకేతికతలతో సూక్ష్మంగా రూపొందించబడ్డాయిని, ప్రతిఘటన అభివృద్ధిని తగ్గించడానికి రూపొందించబడిన ఈ ఉత్పత్తులు ఆరోగ్యకరమైన పంటలను అధిక దిగుబడులను ప్రోత్సహిస్తాయి అని అన్నారు.




CHANGE OF NAME

ABAKA ESWARA KUMAR, (old Name) R/o, 3-249-9-9-9, Gollapalli, Ring Road, Madanapalle, Annamayya DT AP. Have Changed My Name As ABAKA ESWAR KUMAR(New name), S/O ABAKA VENKATARAMANA



# పేదలకు పట్టెడు అన్నం కోసం అన్న క్యాంటీన్లు

**- శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గం పేదలకు పట్టెడు అన్నం పెట్టాలని దృఢ సంకల్పంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్న క్యాంటీన్ శ్రీకాళహస్తి పట్టణం టిడిపి కార్యాలయం వద్ద, సువర్ణముఖి నది అన్న క్యాంటీన్‌ను ఈనెల 20వ తేదీన ప్రారంభిస్తున్నామని ఎమ్మెల్యే బొజ్జలసుధీర్ రెడ్డి తెలియజేశారు. ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ గత ఎన్నికలల్లో తమ నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా వంద రోజులు పరిపాలనలో అనేక సంక్షేమాలు ప్రవేశపెట్టి ప్రజల వద్ద మనల్ని పొందారని, ఆ నేపథ్యంలోనే తాను కూడా శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకుపోతున్నాం మన్నారు, ఈ నేపథ్యంలో ఈ నెల 20 తేదీన పేదలకు పట్టెడు అన్నం 5 రూపాయలకే పెట్టే అన్న క్యాంటీన్ పట్టణంలో రెండు చోట్ల ప్రారంభిస్తున్నామని, ప్రజలు ఈ అన్న క్యాంటీన్లోని సేవలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుతున్నామని తెలియజేశారు.

# డ్రైవర్‌గా మారిన ఎమ్మెల్యే

**- బతుకుతెరువు కోసం సొంతంగా ఆటోను కొనుక్కున్న ప్రకాష్...**
**- కార్యకర్త ఆశపడ్డాడని ఆటో నడిపిన ఎమ్మెల్యే...**
**- 500 రూ బోణి చేసి అభినందించిన ఎమ్మెల్యే...**



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** కార్యకర్త కళ్ళల్లో ఆనందం... మొహంలో చిరునవ్వు... చూసేందుకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని శ్రీనివాస మంగాపురం నుండి రఘునాథ్ రిసార్ట్స్ వద్దగల తన నివాసం వరకు ఆటోను నడిపి కార్యకర్తలో ఉత్సాహం నింపారు. తిరుపతి రూరల్ మండలం, సాయి నగర్ పంచాయతీకి చెందిన టిడిపి కార్యకర్త ప్రకాష్ బతుకుతెరువు కోసం సొంతంగా ఆటోను కొనుక్కున్నాడు. తను ఎంతగానో అభిమానించే పులివర్తి నానికి ఆటోను చూపించాలని ఆశపడ్డాడు. శ్రీనివాస మంగాపురం వద్ద "తాటి బెల్లం కాఫీ సెంటర్" ప్రారంభోత్సవంలో పాల్గొనేందుకు ముఖ్యఅతిథిగా వస్తున్నట్లు తెలుసుకున్నాడు. ప్రారంభోత్సవం అనంతరం తను ఎంతగానో అభిమానించే నాయకుడి వద్దకు వెళ్లి ఆటోను కొన్నాను అన్నా అంటూ ఆటోను చూపించాడు. ఇతరులపై ఆధారపడకుండా బతుకుతెరువు కోసం కష్టపడి ఆటోను నడపాలనుకున్న ప్రకాష్ ను చూసి ఎమ్మెల్యే అభినందించారు. కార్యకర్త ఆనందం కోసం విలాసవంతమైన ఏసీ కార్ లను పక్కనపెట్టి నాయకులను ఆటోలో వెనుక కూర్చోబెట్టి, ఆటో డ్రైవర్ ప్రకాశ్ ను డ్రైవింగ్ సీటు పక్కన కూర్చోబెట్టుకుని స్వయంగా చంద్రగిరి మండలం, శ్రీనివాస మంగాపురం నుంచి తిరుపతి రూరల్ మండలంలోనీ రఘునాథ రిసార్ట్స్ వద్దగల తన నివాసం వరకు ఆటో నడిపారు. ఆటో డ్రైవర్ ప్రకాష్ కు 500 రూపాయలు బోణి చేసి అభినందించారు. తిరుపతి రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తల సైతం ఆశ్చర్యపోయే విధంగా ఆటోను నడిపారు. కార్యకర్తల మనసును అర్థం చేసుకున్న వాడే నిజమైన నాయకుడు అవుతాడు. ఫోటోల కోసం ఫోజులు ఇచ్చినవాళ్లు ఎంతోమంది రాజకీయ నాయకులు ఉన్నారు. చంద్రగిరిలో టౌన్ సర్వీసులు ప్రారంభించినప్పుడు తానే స్వయంగా బస్సు డ్రైవర్‌గా మరి బస్సును నడిపి ఆర్టీసీ డ్రైవర్లలో రెట్టింపు ఉత్సాహం నింపారు. ఈరోజు ఒక కార్యకర్త అడిగాడని సుమారు 15 కిలోమీటర్లు ఆటోను నడిపి ఆ కార్యకర్తలు మనోధర్యాన్ని నింపారు. ఎటువంటి లాభా పేక్షన లేకుండా ఎన్నికల ప్రచారంలో ఇంటింటికి తిరిగి వారి సమస్యలు తెలుసుకున్నారు. నిధులు ఎలా సేకరించాలి... వాటిని ప్రజలకు ఉపయోగ పడే విధంగా ఎలా వాడాలి... వచ్చే నెల జరుగనున్న పనుల గురించి ఈరోజూటి నుంచే ఆలోచిస్తారు. 24 గంటలు ప్రజల కోసం పనిచేసే నాయకుడు మన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అని పొగడ్తలతో ముంచెత్తారు.

# ప్రజలారా జాగ్రత్త వహించండి : తిరుపతి ఎస్పీ

రోజురోజుకీ సైబర్ నేరగాళ్లు సరికొత్త ఆలోచనలతో ప్రజలను బురిడీ కొట్టించి, వారిని ఆర్థికంగా మానసికంగా దోచుకుంటున్నారు. అందులో భాగంగా సరికొత్త ఎత్తుగడ డిజిటల్ అరెస్ట్ అనే విషయంపై జిల్లా ప్రజలు జాగ్రత్తలు వహించాలని తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఇప్పుడు కొత్తగా సైబర్ క్రైమ్ నేరగాళ్ళు ప్రజలకు కాల్ చేసి రకరకాలుగా భయభ్రాంతులకి గురిచేస్తున్నారు. సైబర్ నేరగాళ్ళు మొదటగా మన సమాచారాన్ని సోషల్ మీడియా/డేటా బేస్/వేరే ఏదైనా పద్ధతుల నుండి పోగు చేసుకుంటారు. "సైబర్ క్రైమ్ నేరగాళ్ళు మొదటగా మనకు కాల్ చేసి మీ మీద ఒక పార్సెల్ వేరే దేశంకు బుక్ అయింది. అందులో మాదక ద్రవ్యాలు వున్నాయని, అందుకు సంబంధించిన ఆధారాలు మా దగ్గర వున్నవి మరియు మీ మీద కేసు నమోదు చేయడం జరిగింది" అని చెప్పుతారు. మనం నమ్మకపోతే వాళ్ళు వెంటనే మన దగ్గర ప్లే స్టోర్ నుంచి skype ఇంస్టాల్ చేయిస్తారు. సైబర్ నేరగాళ్ళు నేరుగా వీడియో కాల్ చేసి బ్యాక్ గ్రౌండ్ నిజమైన పోలీసుల వలే నమ్మేలా చేస్తారు. సైబర్ క్రైమ్ నేరగాళ్ళు మీ మీద అరెస్ట్ వారెంట్ వుంది అని మనకు నకిలీ పత్రాలు పంపుతారు.. అది నిజమే అని మనం నమ్మి మనం వాళ్ళు చెప్పిన విధంగా చేసేలా ప్రేరేపిస్తారు. తరువాత వాళ్ళు కేసు నుండి తప్పించాలంటే, చెప్పిన విధంగా వారి బ్యాంకు ఖాతాకు నగదును పంపించాలని, ఈ విషయాన్ని ఎవరితోను చర్చించవద్దు అని చెప్తారు. ఈ విధంగా సైబర్ నేరగాళ్లు ప్రజలను డిజిటల్ అరెస్ట్ చేసి భయభ్రాంతులకు గురిచేసి, వారిని ఆర్థికంగా దోచుకుని మానసిక క్షోభకు గురి చేస్తారు.మీకు తెలియకుండా మీరు ఏదైనా పార్సెల్ పంపించారని ఎవరైనా సంప్రదిస్తే స్పందించకండి,పార్సల్ లో డ్రగ్స్ ఉన్నాయని కేసు నమోదు చేశామని.. మేము పోలీసులు అంటూ ఎవరైనా కాల్ చేస్తే వారికి స్పందించకండి అని ఆయన తెలిపారు. పోలీసు అధికారులు ఎవరైనా సరే నేరుగా సంప్రదిస్తారు.. వాట్సాప్ లేదా స్కైప్ వీడియో కాల్ ద్వారా సంప్రదించరు అని ప్రజలు గ్రహించాలి. ఇలాంటి సైబర్ నేరగాళ్ల కుయుక్తులకు గురి అయ్యి.. ఆర్థికంగా,



మానసికంగా ఇబ్బంది పడకండి అని ఏమైనా అనుమానాస్పద వీడియో కాల్స్/ ఈమెయిలు/ మెసేజ్ లు వస్తే వెంటనే పోలీసులను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు:

1.వాట్సాప్‌లో మీ యొక్క / మీ ఫ్యామిలీ ఫొటోస్ ను ప్రొఫైల్ ఫోటో గా పెట్టకపోవడం మంచిది.
2.మీ వ్యక్తిగత వివరాలను అనవసరంగా అపరిచిత వ్యక్తులకు ఇవ్వడం అంత మంచిది కాదు.
3.వ్యక్తిగత వివరాలు, బ్యాంకింగ్ వివరాలు ఎవరితోనూ పంచుకోకూడదు.
4.మీకు తెలియని వ్యక్తులు సోషల్ మీడియా లలో పెట్టే ఫ్రెండ్ రిక్వెస్ట్ ని accept చేయకూడదు.
5.మీ యొక్క వ్యక్తి గత వివరాలను సోషల్ మీడియా నందు గోప్యంగా ఉంచాలి.
6.బహుమతులు గెలుచుకున్నారు అని వచ్చే ఈమెయిలు, మెసేజ్‌ల గురించి స్పందిచవద్దు.
7.మీరు కుటుంబ సభ్యులతోగాని లేక మీరు గాని ఎక్కడికయినా బయటకు వెళ్ళినప్పుడు మీ యొక్క వ్యక్తిగత సమాచారాన్ని అనవసరంగా పొందుపరచకూడదు.
8.ఎవరి మీద అయినా పోలీస్ కేసు వుంటే సంబంధించిన పోలీస్ అధికారులు నేరుగా వస్తారు. అంతేగాని whats app లేదా skype video కాల్ అంటూ ఎవరూ చేయరు. అలా ఎవరైనా చేసినట్లయితే వెంటనే దగ్గర లో ఉన్న పోలీస్ స్టేషన్ లేదా సైబర్ క్రైమ్ ఆఫీసులో గాని సంప్రదించండి
9.మన యొక్క వ్యక్తిగత భద్రతకు మనమే బాధ్యత వహించాలి.
10.అనవసరం గా సైబర్ క్రైమ్ నేరగాళ్లు చేసే కాల్ కు గురి అయ్యి డబ్బులను పోగొట్టుకోవద్దని

జిల్లా ప్రజలు ఎవరైనా సైబర్ క్రైమ్ బారిన పడినట్లయితే అధైర్య పడకుండా వెంటనే గోల్డెన్ అవర్స్ 2 గంటలు మించకుండా లేక కనీసం 24 గంటలలోపు పోలీస్ గ్రౌండ్ నందు వున్నా సైబర్ క్రైమ్ ఆఫీస్ ను సంప్రదించినట్లయితే మీకు న్యాయం జరిగే అవకాశం ఎక్కువగా వుంటుంది. ఒకవేళ మీరు అందుబాటులో లేనట్లయితే వెంటనే నేషనల్ సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కాల్ చేయవచ్చును లేదా http://cybercrime.gov.in అనే పోర్టల్ నందు ఫిర్యాదు చేయాలని తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**- తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్**

# డిసిసిబి బ్యాంకు ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.3600 కోట్ల వ్యాపార లక్ష్యం

**- జాయింట్ కలెక్టర్ విద్యాధరి**

**చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.3600 కోట్ల వ్యాపారం లక్ష్యం కాగా అందులో భాగంగా డిపాజిట్ల సేకరణ రూ. 1100 కోట్లు ఋణ పంపిణీ రూ.2500 కోట్లుగా నిర్ధేశించుకునట్లు కోవడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి పేర్కొన్నారు. బుధవారం డిసిసిబి బ్యాంకు నందు జేసీ అధ్యక్షతన డిసిసిబి బ్యాంక్ సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా జేసీ మాట్లాడుతూ 2024 మార్చి 31తో పూర్తయిన 2023-2024 బ్యాంకు ఆర్థిక సంవత్సర వార్షిక నివేదికను ఆమోదించడం జరిగిందని, 2023-24 సంవత్సరం బ్యాంకు లాభం రూ.9.66కోట్లు ఆర్జించగా, నికర నిరర్థక ఆస్తులు 1.53 శాతం డిపాజిట్లు రూ. 932.14 కోట్లు, ఋణాలు రూ.2002.25 కోట్లుగా ప్రగతి కలదన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం 2024-25 బ్యాంకు తన వ్యాపారమును రూ.3600 కోట్ల లక్ష్యంగా నిర్దేషించుకొని అందులో భాగంగా డిపాజిట్ల సేకరణ రూ.1100 కోట్లు ఋణ పంపిణీ రూ.2500 కోట్లుగా నిర్దేశించబడినదని, సహకార సంఘాల బలోపేతం కొరకు 2024-25 బ్యాంకు ఆర్థిక సంవత్సరం నందు ప్రస్తుత చిత్తూరు జిల్లాలోని 14 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల యందు ఎరువుల వ్యాపారము అభివృద్ధి చేయుటకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశములో చిత్తూరు, తిరుపతి జిల్లా సహకార అధికారులు నాగవర్ధన, యస్. లక్షమి, జిల్లా వ్యవసాయ,పశు సంవర్ధక శాఖ అదికారులు మురళి కృష్ణ, ప్రభాకర్,సి ఈ ఓ ఇ.మనోహర్ గౌడ్ సహకార సంఘ అదికారులు ఇతర సభ్యులు పాల్గొన్నారు.










# చనిపోయిన, కుళ్లిన కోళ్ల మాంసం విక్రయిస్తే కఠిన చర్యలు

**: కమిషనర్ వి.శ్రీనివాస రావు**

**కుప్పం, మేజర్‌న్యూస్:** పట్టణ ప్రజలకు హాని కల్గించేలా కల్తీ లేదా కుళ్లిన మాంసం విక్రయాలు సాగించిన వారిపై చట్ట పరమైన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ వి.శ్రీనివాస రావు హెచ్చరించారు. కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని చికెన్ సెంటర్‌లపై మున్సిపల్ కమిషనర్ బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.కుప్పంలో చికెన్ సెంటర్లో చనిపోయిన కోళ్ళు ను విక్రయిస్తుందని సమాచారం రావడంతో చికెన్ సెంటర్ లపై ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చికెన్ సెంటర్ లు.హొటల్లు. చెడిపోయిన, చనిపోయిన మాంసాన్ని వాడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ హెచ్చరించారు. చికెన్ సెంటర్ పై హొటల్ పై తనిఖీలు చేసేటప్పుడు చెడిపోయిన మాంసం దొరికితే లక్ష రూపాయలు జరిమానా తప్పదన్నారు. కబాబ్ సెంటర్ లో చెడిపోయిన చికెన్, చనిపోయిన చికెన్ ముక్కలను కబాబ్ చేసి అమ్మితే కఠినమైన చర్యలు తప్పవన్నారు. తమిళనాడు నుండి చనిపోయిన కోళ్ళు ను తీసుకొచ్చి కుప్పంలో విక్రయిస్తున్నారని. సమాచారం రావడంతో ఈ తనిఖీలు చేసినట్లు కమిషనర్ తెలిపారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పవిత్రోత్సవాల్లో అపశృతి

**శ్రీకాళహస్తీ మేజంన్యూస్:** శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో జరిగిన పవిత్రోత్సవాల్లో అపశృతులు చోటు చేసుకోవడం శోచనీయమని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూర్ తారక శ్రీనివాసులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బేరి వారి మండపం వద్ద పంచమూర్తులు ఊరేగింపులో అక్కడి పందిళ్లు తగిలి స్వామి వారి వాహన చెప్పరం కలిశాలు ఒరిగిపోవడం, తొలి రోజు పుణ్యా వచనం, నీళ్లు పట్టడం వంటి జరగకపోవడం, మూడో రోజు ఉత్సవమూర్తిని తీసుకెళ్లడానికి నానా ఇక్కట్లు ఎదుర్కోవడం ఇలా దేవస్థానం అధికారులు అలసత్వం మూలంగా పలు అపస్రుతులు చోటు చేసుకోవడం భక్తులను మనోభావాలు తీవ్రంగా దెబ్బతినేలా చేస్తున్నా యని, పవిత్ర క్షేత్రానికి ఇది మంచిది కాదని ఆందోళన వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో నిర్వహించిన పవిత్రోత్సవాలు లో అధికారులు నిర్లక్ష్యం కారణంగా అపశృతులు చోటు చేసుకోవడం, వాటిని అధికారులు సరిదిద్దే ప్రయత్నం చేయకపోవడం సరైనది కాదని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూర్ తారక శ్రీనివాసులు అన్నారు. మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు విలేకరులతో మాట్లాడుతూ పవిత్రోత్సవాలను మూలవిరాట్లకు శక్తిని పునరేకికరణ చేయడానికి నిర్వహించే పూజలని, దేవస్థానం అధికారుల నిర్లక్ష్య వైఖరి మూలంగా పవిత్రత దెబ్బతినడం భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తుంది అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తొలి రోజు శ్రీకాళహస్తి,భరద్వాజ మహర్షి ఉత్సవమూర్తుల ఊరేగింపులో నిర్లక్ష్యం చోటుచేసుకుని నాలుగు మాడ వీధుల్లో నీళ్లు పట్టకపోవడం, పుణ్యా వచనం చేయకపోవడం, ఉత్సవాన్ని తీసుకెళ్లడానికి అడ్డంకులు ఉంటే వాటిని సరి చేయకపోవడం వల్ల తీవ్ర ఇబ్బంది ఏర్పడిందన్నారు. వాహన సేవ ముందు నీళ్లు పట్టకపోవడంతో వాహనాన్ని మోసే శ్రీపాద కూలీలు ఎండ వేడిమికి కాళ్లు బొబ్బలు ఎక్కి పరుగులు తీయడం, అర్చకులు సైతం కాళ్లు కాలడంతో రోడ్లపై పరుగులు తీస్తూ వాహనాన్ని తీసుకెళ్లడం గమనించి భక్తులు విస్తుపోతూ ఆవేదనకు గురయ్యారని ఇది ఎంతో బాధాకరమన్నారు. మూడో రోజు ఉత్సవం నిర్వహణ సమయంలో బేరివారి మండపం వద్ద అన్నదానం జరుగుతుంటే, దానికి ముందస్తు తగిన ఏర్పాటు చేసుకొని ఉత్సవానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా తీసుకెళ్లాల్సి ఉండగా,



అలా చేయకపోవడంతో నాన్న అవస్థలు పడి ఉత్సవమూ ర్తులను తీసుకుని వెళ్లడం అత్యంత బాధాకరం అన్నారు. పవిత్రోత్సవాలు ముగింపు సందర్భం గా పంచమూర్తులును మంగళవారం రాత్రి ఊరేగిస్తుంటే బేరి వారి మండిపం వద్ద పదిళ్లు తగిలి స్వామి వారి చెప్పరం కలశాలు ఒరిగిపోవడం, గంటకు పైగా వాహన సేవ నిలిచిపోవడం అత్యంత బాధాకరమన్నారు. ట్రాఫిక్ స్తంభించిపోయి వాహనాలు ఆర్టీసీ బస్టాండ్ వరకు నిలిచిపోవడం, వాహన సేవ తిరిగి ప్రారంభించి రాత్రి 12 గంటలకు ఆలయానికి చేరుకోవాల్సి వచ్చిందంటే బాధ్యత రాహిత్యాన్ని చాటుతుందని, భక్తులను తీవ్ర మనోవేదనకు ఆందోళనకు గురి చేసిందన్నారు. ఇలాంటి ఘటనలు పవిత్ర క్షేత్రానికి మంచిది కాదని, దీన్ని వెంటనే సరిచేసి సంప్రోక్షణ చేయాల్సి ఉన్న చేయకపో వడం ఏమిటి అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. దేవ స్థానం ఉన్నత అధికారులు, ఇంజనీరింగ్ శాఖ అధికా రులు సరైన పర్యవేక్షణ చేయకపోవడమే ఉత్సవాల్లో అప్రస్తృత్తులు చోటు చేసుకోవడానికి కారణమన్నారు. నాలుగు మాడ వీధుల్లో ఉత్సవం నిర్వహించేపుడు అందుకు తగ్గ ఏర్పాట్లు ముందస్తుగా చేసుకుని, ఎలాంటి ఆటంకాలు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుందని, ఎవరికి వారు యమునా తీరు అన్న చందంగా వ్యవహరించారని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యంత పవిత్రంగా నిర్వహించే పవిత్రోత్సవాల్లోనే అపస్రుతులు చోటు చేసుకోవడం గమనిస్తే అధికారుల నిర్లక్ష్య వైఖరి ఏ స్థాయిలో ఉందో చెబుతుందన్నారు. దేవస్థానం పరిపాలన ఎటు సాగుతుందని ప్రశ్నించారు. ఆలయంలో క్యూలైన్లను ప్రైవేటు వ్యక్తులు తనిఖీ చేస్తున్నారంటే ఆలయ పాలన తీరు ఆక్షేపనీయమన్నారు.క్షేత్ర పవిత్రతను కాపాడే విధంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి స్పందించాలని ఇలాంటి ఘటనలు మరోసారి పురావృతం కాకుండా చర్యలు చేపట్టాలని శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూర్ తారక శ్రీనివాసులు డిమాండ్ చేశారు.

## అడ్డదిడ్డంగా ఉన్న కేబుల్స్ నెలరోజుల్లోపు సరి చేయాలి : కమిషనర్

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలో అడ్డదిడ్డంగా ఉంటూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న కేబుల్స్ ను నెలరోజులు లోపు సరిచేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య కేబుల్ ఆపరేటర్లను ఆదేశించారు. తిరుపతి నగరపా లక సంస్థ కార్యాలయంలో బుధవారం స్థానిక కేబుల్ ఆపరేటర్స్, ఇంటర్నెట్ ప్రొవైడర్స్‌తో, ఏపీఎస్పీడీసీఎల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో కమిషనర్ మౌర్య నగరంలో ఎక్కడపడితే అక్కడ అస్తవ్యస్తంగా కేబుల్స్ ఉన్నాయని అన్నారు. దీంతో వాహన చోదకులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారని అన్నారు. అస్తవ్యస్తంగా కేబుల్స్ వలన కడపలో జరిగిన సంఘటనను ఆపరేటర్స్ కు, ఇంటర్నెట్ ప్రొవైడర్స్ కు గుర్తు చేశారు. ఎవ్వరికీ ఇబ్బందులు కలగకుండా సూచించిన క్రమ పద్ధతిలో వైర్లను ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. రోడ్డుకి మధ్య స్థంబాలకు వున్న కేబుల్ వైర్లను, ఫైబర్ వైర్లను నెల రోజులలోపు తొలగించాలని అన్నారు. తొలగించిన వైర్లను రోడ్డుకి ఇరువైపులా స్థంబాలకు పద్నాలుగు అడుగుల ఎత్తులో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని గడువులోపు కేబుల్స్ తొలగించి, నగరం సుందరంగా ఉండేందుకు సహకరించాలని అన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు నరసింహ ఆచారి, నరేంద్ర, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, స్మార్ట్ సిటీ జి.ఎం. చంద్రమౌళి, డిసిపి. శ్రీనివాసులు రెడ్డి, ఎస్పిడిసిఎల్, బిఎస్ఎన్ఎల్ అధికారులు, నగరంలోని లోకల్ కేబుల్ ఆపరేటర్స్, తదితరులు ఉన్నారు.





## ఓటర్ల జాబితా ఇంటింటి సర్వే పూర్తి చేయండి : ఆర్డీఓ





**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** స్పెషల్ సమ్మరీ రివిజన్ -2025లో భాగంగా ఓటర్ల జాబితా ఇంటింటి సర్వేను వందశాతం పూర్తి చేయాలని చిత్తూరు ఆర్డీవో చిన్నయ్య, కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ ఎన్నికల సూపర్వైజర్ అధికారులను ఆదేశించారు. బుధవారం నగరపాలక కార్యాలయంలో ఎన్నికల సూపర్‌వైజర్ అధికారులతో స్పెషల్ సమ్మరీ రివిజన్ -2025పై సమీక్షించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రీ రివిజన్ కార్యక్రమాల్లో భాగంగా.. ఓటర్ల జాబితా ఇంటింటి సర్వేను రెండు రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ప్రధానంగా ఒక కుటుంబంలోని సభ్యుల పేర్లన్నీ ఒకే చోట ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటి నెంబర్లలో పొరబాట్లు ఉంటే గుర్తించాలని, ఓటర్ల పేర్లు, చిరునామాలు తప్పులు ఉంటే గుర్తించాలని, మృతి చెందిన, షిఫ్టెడ్ ఓటర్లను గుర్తించాలన్నారు. ఎలక్షన్ విధులను అధిక ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేయాలన్నారు. సూపర్‌వైజర్ వారీగా పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. బీఎల్వోలను సమన్వయం చేసుకొని సకాలంలో దరఖాస్తులు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సూపర్‌వైజర్ అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో క్రికెట్ అభివృద్ధికి అన్నివిధాల కృషి

**-అతిత్వరలో ఉమెన్స్ క్రికెట్ అకాడమీ ఏర్పాటు**

**-ఏసిఏ స్టేట్ ఇన్ ఫ్రా కమిటీ చైర్మన్ విజయ్ కుమార్**

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ తిరుపతి విజయ్ కుమార్(క్రికెట్ విజయ్)కి కీలక బాధ్యతలను అప్పగించింది. 71 సంవత్సరాలలో ఎన్నడూ లేని విధంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాకు ప్రాధాన్యత కల్పించింది. అందులో భాగంగా క్రికెట్ పై ఆసక్తి కలిగి బీసీసీఐ, ఎన్సీఏ,లెవెల్ వన్ కోచ్ గా క్రికెట్ కి సేవలు అందించిన విజయ్ కుమార్(క్రికెట్ విజయ్) కి ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ లో చోటు కల్పిస్తూ ఏసిఏ స్టేట్ ఇన్ ఫ్రా కమిటీ చైర్మన్,సౌత్ జోన్ అకాడమీస్ కమిటీ కన్వీనర్ పదవులకు ఎంపిక చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో చిత్తూరు డిస్టిక్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేసి క్రికెట్ విజయ్ ని అసోసియేషన్ నాయకులు దుశ్శాలువతో ఘనంగా సన్మానించి స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..జిల్లా క్రికెట్ అసోసియేషన్ పై గత 17 సంవత్సరాలుగా సుదీర్ఘ పోరాటం చేసి విజయం సాధించిన క్రికెట్ విజయ్ కి ఈ పదవులు దక్కడం నిజంగా ఆనందంగా ఉందన్నారు. జిల్లాలో క్రికెట్ కు ముందు ముందు మంచి భవిష్యత్తు ఉంటుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్క క్రికెటర్ కు మంచి భవిష్యత్తు అందించాలన్నదే ధ్యేయమని,అందులో భాగంగా జిల్లా క్రికెట్ అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తానని ఏసీఏ స్టేట్ ఇన్ ఫ్రా కమిటీ చైర్మన్,ఏసీఏ సౌత్ జోన్ అకాడమీ కమిటీ కన్వీనర్,చిత్తూర్ డిస్టిక్ క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్(క్రికెట్ విజయ్) పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రికెట్ పై ఆసక్తి కలిగి ప్రతిభ ఉన్న ఏ ఒక్క క్రికెట్ క్రీడాకారుడికి అన్యాయం జరగకూడదనే ఉద్దేశంతో రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా కోర్టుల చుట్టూ 17 సంవత్సరాలు సుదీర్ఘ పోరాటం చేసి గత రెండు నెలల క్రితం విజయం సాధించామన్నారు. ఇన్నేళ్లు రాజకీయ అండలు ఉన్నవారు మాత్రమే క్రికెట్ లో అవకాశాలు పొందారని, నిజమైన క్రీడాకారులు వెనక పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనుంచి ప్రతిభ ఉన్న క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఇవ్వనున్నామన్నారు. క్రికెట్ ఆడిన వారు అసోసియేషన్ లో ఉంటే క్రికెట్ ఎంతో అభివృద్ధి చెందుతుంది అనడానికి గడిచిన రెండు నెలల నిదర్శనమన్నారు. గత రెండు నెలలలో ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి సీనియర్ జోన్‌కు ఏడుగురు, అండర్ 23 జోనుకు 7 మంది, అండర్ 19 ఉమెన్ టి20 స్టేట్ టీం కు ఇద్దరు ఎంపిక కావడం నిజంగా గొప్ప విషయం అన్నారు. ఇన్ని రోజులు రాజకీయ కనుసైగల్లో ఒకరిద్దరికే పరిమితమైన క్రీడాకారుల భవిష్యత్తు ఇప్పుడు ఏకంగా జోన్ కి 14 మంది,స్టేట్ కి ఇద్దరు ఎంపికవడం చూస్తే క్రికెట్ క్రీడాకారుల భవిష్యత్తు ముందు ముందు ఎలా ఉందో ఊహించవచ్చన్నారు. అదేవిధంగా జిల్లాలో మంచి గ్రౌండ్ లను తీసుకురావాలన్నట్లు ఆయన పేర్కొన్నారు. అంతేకాక రానున్న రోజుల్లో క్రికెట్ పై ఆసక్తి కలిగిన క్రీడాకారులకు ఉపాధి అవకాశాలు కూడా కల్పించనున్నామని తెలిపారు. అందులో భాగంగానే అంపైరింగ్ 100,కోచ్ లు 50,స్కోరర్స్ 50, మేనేజర్లు 50 పోస్టులను భర్తీ చేయనున్నామన్నారు. అందుకు 18 సంవత్సరాలు నిండి 10వ తరగతి నుండి డిగ్రీ వరకు చదివిన వారు ఈనెల 29వ తేదీ లోపల దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు. మరిన్ని వివరాలకు గిరి ప్రకాష్ 9849058490,శ్రీనివాసమూర్తి 9573378778,సతీష్ యాదవ్ 8886185559,నవీన్ 8555054943 లను చరవాణి ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు. అంతేగాక గ్రామస్థాయి నుంచి క్రికెట్ క్రీడాకారులకు భవిష్యత్తు అందించాలనే ఉద్దేశంతో జిల్లాలో ఫ్రాన్సిస్ ద్వారా 40 టీమ్లకు ఆపర్చునిటీస్ ని కల్పించి క్రికెట్ ను మరింత దగ్గర చేయనున్నామని తెలిపారు. అంతేకాక ఈ మ్యాచ్ లన్నింటికి ప్రత్యక్ష ప్రసార సౌకర్యం కూడా కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. తద్వారా క్రీడాకారుల ప్రతిభ మరింత మందికి తెలిసే అవకాశం ఉంటుందని తెలిపారు. కావున క్రికెట్ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని క్రికెట్ విజయ్ కోరారు. ఈ సందర్భంగా తనకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ లో అవకాశం కల్పించిన ఏసీఏ అధ్యక్షులు కేశినేని శివనాథ్, కార్యదర్శి సానా సతీష్ బాబు, ఉపాధ్యక్షులు ప్రశాంత్,సంయుక్త కార్యదర్శి విష్ణుకుమార్ రాజు,కోశాధికారి దండపాని శ్రీనివాస్,కౌన్సిలర్ విష్ణుతేజాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో చిత్తూరు డిస్టిక్ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి రవి, ఆర్గనైజింగ్ సెక్రటరీ గాలి వేణుగోపాల్ నాయుడు, ఉపాధ్యక్షులు శ్రీనివాసమూర్తి, సంయుక్త కార్యదర్శి సతీష్ యాదవ్,ఈసీ మెంబర్లు ప్రకాష్ నాయుడు,శివప్రసాద్,టీవీ రమణ,హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఇంటి పన్ను చెల్లించలేదని నీటి కొళాయి తొలగింపు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని సూర్య నగర్లో నివాసం ఉన్న ఒక వ్యక్తి కి సంబంధించిన ఇంటి పన్ను పెద్ద మొత్తంలో మున్సిపాలిటీకి బాకీ ఉండడంతో పలుమార్లు నోటీసులు ఇచ్చినప్పటికీ పన్ను చెల్లించకపోవడంతో మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు ఇంటికి ఉన్న నీటి కొళాయిని తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి అంతా పన్నుల వసూళ్లపై ఆధారపడి ఉండడంతో పన్నులు చెల్లించకుండా ఇబ్బంది పెట్టే వారిపై ఇట్లాంటి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు ఇప్పటికైనా పన్నులు బకాయి ఉన్నవారు చెల్లించాలని కోరుతున్నామన్నారు.

## మధురమలై అటవీ ప్రాంతంలోనే ఏనుగులు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలం లోని మధురమలై అటవీ ప్రాంతం లోనే దాదాపు 13 ఏనుగులు తిష్ట వేశాయి.గత రెండు రోజులుగా సోమల మండలం ఇరికి పెంట,చౌడేపల్లి మండలం సింగిరి గుంట అటవీ ప్రాంతాలలో ఏనుగులు తిరుగుతున్నట్లు అటవీ అధికారులు చెప్తున్నారు.కావున అటవీ సమీప భూములు గల రైతులు రాత్రులల్లో పొలాలకు వెళ్ళకుండా ఉండటం మంచిదని,గత రెండు రోజులుగా దుర్గసముద్రం,చారాల అటవీ ప్రాంతాలలో ఏనుగులు విద్వసం శృష్టించాయి. ఎక్కడైనా ఏనుగులు సంచరిస్తున్నట్లు తెలిసిన యడల అటవీ శాఖ అధికారులకు, రెవిన్యూ అధికారులకు,పోలీసులకు సమాచారం ఇవ్వగలరని అధికారులు తెలియ జేశారు.

## బోయకొండ దేవస్థానంలో ఘనంగా చండీహెూమం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** బోయకొండ గంగమ్మ దేవస్థానంలో పౌర్ణమి సందర్భంగా చండీ హెూమం నిర్వహించారు భక్తి శ్రద్దలతో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం కార్యనిర్వాహణాధికారి ఏకాంబరం ఆద్వర్యం లో జరిగింది,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.ఈ సందర్బంగా ప్రధాన అర్చకులు చండీహెూమం మహిమ ను వివరిస్తూ... చండీహెూమం కేవలం ఒక వర్ణం కో ఒక వర్గం కో మాత్రమే కాదు.. అన్ని వర్ణాల వారికి సంబంధించినది. లక్ష్మీ, సరస్వతీ, కాళికాదేవి.. ఈ ముగ్గరు శక్తుల కలయికతో ఏర్పడినదే మహాచండీ.. ఈమె హెూమం చేయడంవల్ల సమస్త బాధలు నివారణమవుతాయి.వ్యాపారాలు వృద్ధి చెందుతాయి, శత్రువులు నశిస్తారని, పరప్రయోగాలతో బాధపడేవారు, తరచుగా కుటుంబంలో మరణాలు సంభవిస్తున్నవారు, అకారణంగా కోర్టు కేసులలో ఇరుక్కుంటున్నవారు, ఇంకేమైనా ఇతరత్రా సమస్యలతో బాధపడతున్నవారు చండీహెూమాన్ని చేయించుకోవడం వల్ల చండీమాత అనుగ్రహంతో త్వరితగతిని, వాటి నుండి బయటపడతారని.లోక రక్షకులైన అమ్మవారి స్వరూపాల్లో చండీ ఒకటి. లోక కల్యాణం కోసం, విశేష కార్యసిద్ధి కోసం, సకల చరాచర జగత్తు సృష్టికి, స్థితికి, లయకు మూల కారణమైన జగన్మాతను ఆరాధించడం అనాదిగా వస్తోందని. ఆదితత్త్వాన్ని నేత్రమూర్తిగా భావించి చేసే ప్రకృతి ఉపాసనే శ్రీవిద్య. అది లలితా పారాయణం, చండీ పారాయణం ..అని రెండు రకాలు బ్రహ్మాండ పురాణం, దేవీ భాగవతం, లలితాదేవి మహిమలను చెబితే, మార్కండేయ పురాణం చండీ మహత్యాన్ని వివరిస్తుందని అర్చకులు భక్తులకు తెలియజేశారు.

## బండ్ల లక్ష్మీపతికి అభినందనలు తెలిపిన ఎంజీ రెడ్డి బృందం



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** తిరుపతి రుయా ఆసుపత్రి వర్కింగ్ కమిటీ చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన బండ్ల లక్ష్మీపతిని కలిసి అభినందనలు తెలియజేసిన రేణిగుంట టీడిపి పంచాయతీ వార్డు సభ్యులు ఎంజీ రెడ్డి బృందం. ఈ సందర్బంగా ఎంజీ రెడ్డి మాట్లాడుతూ నా మిత్రుడు బండ్ల లక్ష్మీపతి కుటమి పార్టీ జనసేనా పార్టీ తరపున తిరుపతి రుయా ఆస్పత్రి వర్కింగ్ కమిటీ చైర్మన్ పదవి దక్కడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుల్లెట్ రాజ్ విశాల్, సోము శేఖర్ రెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఓజోన్ పొరను కాపాడుకోవాలి: ప్రిన్సిపాల్

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** కాలుష్యం నుండి ఓజోన్ పొరను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వెదురుకుప్పం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అన్నపూర్ణ శారద అన్నారు. బుధవారం కళాశాలలో ఓజోన్ పొర యొక్క విశిష్టత ను గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లా డుతూ వాతావరణం లోని ఓజోన్ పొర సూర్య కాంతిలోని అతినీల లోహిత కిరణాలను సూచించడం ద్వారా భూమిపై ఉన్న జీవరాశులను రక్షిస్తుందని తెలిపారు. ఓజోన్ పొర అనేక కారణాల ద్వారా క్షీణిస్తున్నదని, తద్వారా సూర్యకాంతిలోని అతినీలలోహిత కిరణాలు భూమి పైనున్న జీవరాశులపై నేరుగా పడి అనేక రుగ్మతలకు కారణమవుతుందని వివరించారు. అనంతరం ఓజోన్ పొర క్షీణతపై ఆన్లైన్ క్విజ్ నిర్వహించి విజేతులైన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో రసాయన శాస్త్ర విభాగాధిపతి ప్రభాకర్ రావు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి ప్రసన్న లత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చెంగాళ్ళమ్మ ఆలయంలో చండియాగం



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** పట్టణ ప్రాంతంలో కాళంగి నది తీరాన వెలసి ఉన్న ఆంధ్రా తమిళ నాడు రాష్ట్రాల భక్తుల కొంగు బంగారం శ్రీ చెంగాలమ్మ పరమేశ్వరీ ఆలయంలో బుధవారం ఆలయ కార్యనిర్వాహణ అధికారి శ్రీనివాసబాబు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉభయ కర్తలుగా సూళ్లూరుపేట పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది భైరి పార్థసారది రెడ్డి దంపతులు వ్యవహరించారు ఆలయ ప్రాంగణంలో వేదపండితులు హెూమం ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.

# జనసైనుకునికి ఎమ్మెల్యే ఆరణి పరామర్శ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శెట్టిపల్లి గ్రామానికి చెందిన జనసేన నాయకులు చరణ్‌ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పరామర్శించారు. నాలుగు రోజులు కిందట చరణ్ ఇంటిపై అర్ధరాత్రి కొందరు వ్యక్తులు రాళ్ల దాడి చేశారు. ఈ రాళ్ల దాడిలో చరణ్‌కు గాయాలయ్యాయి. దీంతో అలిపిరి పోలీసులకు చరణ్ ఫిర్యాదు చేయడంతో కేసును పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు బుధవారం చరణ్ నివాసానికి వెళ్లి పరామర్శించి దాడి జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అయితే గత కొంతకాలంగా తమ గ్రామంలోని రచ్చబండ వద్ద కొంత మంది యువకులు మద్యం తాగి అసభ్యంగా ప్రవర్తిస్తూ మహిళలను వేధిస్తున్నారని ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదుతో రచ్చబండ ప్రదేశంలో మద్యం తాగి బాటిల్స్ పడేసిన తీరును ఎమ్మెల్యేకు మహిళలు నేరుగా వెళ్లి చూపించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగకుండా చర్యలు తీసుకుంటామని మహిళలకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షుడు రాజారెడ్డి, కూటమి నాయకులు ఆనంద్ పాల్గొన్నారు.

# టీటీడీ చైర్మన్ పదవి.. యాదవులకు కేటాయించాలి

**తిరుపతి, ప్రెస్‌క్లబ్ మేజర్‌న్యూస్:** దేశంలోని అతి పెద్ద ధార్మిక సంస్థ అయిన తిరుమల తిరుపతి దేవస్థానంకు పాలక మండలి చైర్మన్ పదవిని యాదవులకే కేటాయించాలని అఖిల భారత యాదవ సంఘం జాతీయ అధ్యక్షుడు బుసగాని లక్ష్మయ్య యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లక్ష్మయ్య మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామివారిని తొలి దర్శనం చేసుకున్న శరభయ్య అనే యాదవ భక్తుని విగ్రహాన్ని అలిపిరి వద్ద ప్రతిష్టాపన జరగాలని ఇటీవల గుంటూరులో జరిగిన అఖిల భారత యాదవ మహా సంఘం సభలో తీర్మానం చేశారన్నారు. అలాగే ఈ సందర్భంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాకి చెందిన యాదవులకు కొన్ని రాష్ట్ర, జిల్లాస్థాయి కీలక పదవులను ఇచ్చినట్లు వారు తెలిపారు.కీలక పదవులు పొందిన వారిలో రవి యాదవ్, గాలం వెంకటేష్ యాదవ్, మణికంఠ యాదవ్,మేకల రవి యాదవ్, సురేష్ యాదవ్,గొల్లపల్లి వెంకట కృష్ణయ్య యాదవ్, మల్లెల సురేష్ యాదవ్ లు ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు యాదవులకు తీవ్ర అన్యాయం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. యాదవులు నేటికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ పరంగా అనగదొక్కబడు తున్నారన్నారు. వీరందరినీ చైతన్యవంతులుగా చేసేందుకు నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్టు మహాసభలో కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు.విద్య,వైద్య పరంగా యాదవులకోసం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్టు తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు వాసుదేవ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## మొక్కల తోనే జీవుల మనుగడ




**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** మొక్కలతోనే మానవులు, ఇతర జీవుల మనుగడ సాధ్యమవుతుందని సహాయ కమిషనర్ ఎ.ప్రసాద్ చెప్పారు. నగర కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ ఆదేశాల మేరకు స్వచ్ఛత హీ సేవ -2024 కార్యక్రమంలో భాగంగా బుధవారం కొంగారెడ్డిపల్లి పూల మార్కెట్ వద్ద మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. పూలమార్కెట్ వద్దనున్న స్థలాన్ని శుభ్రం చేసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సహాయ కమిషనర్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిశుభ్రత, పచ్చదనాన్ని పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. విరివిగా మొక్కలు నాటి వాటిని పెద్ద చేయడం ద్వారా భావితరాలకు నాణ్యమైన ఆక్సిజన్ లో అందించవచ్చన్నారు. అవకాశం ఉన్న ప్రతి చోట.. ప్రతి ఒక్కరు.. మొక్కలు నాటి పెంచాలన్నారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాల్లో భాగంగా నగరపాలక పరిధిలోని డంపింగ్ యార్డ్, వార్డు సచివాలయాల వద్ద మొక్కలు నాటారు. పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు నగరంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా. అనిల్‌కుమార్‌నాయక్, ఆర్వో గోపాలకృష్ణ వర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు లోకానాంథం, నరసింహ, ప్రముఖులు, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

# కమిషనర్ గంగాప్రసాద్‌కు ఘనంగా వీడ్కోలు

**సూళ్లూరుపేట, మేజర్ న్యూస్:** సూళ్లూరుపేట మునిసిపల్ కమిషనర్ చెల్లు గంగాప్రసాద్ ఆత్మకూరు మునిసిపాలిటీకి బదిలీ కావడంతో ఆయనకు మంగళవారం మునిసిపల్ కార్యాలయం లో ఘనంగా వీడ్కోలు పలికారు, ఈ సందర్భముగా మునిసిపల్ కార్యాలయం మిద్దెపైన ఉన్న సమావేశ మందిరం లో జరిగిన వీడ్కోలు సభ మునిసిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి అధ్యక్షతన జరిగింది, ఎన్నిక సందర్భముగా ఇక్కడకు బదిలీ పై వచ్చిన కమిషనర్ చెల్లు గంగాప్రసాద్ అందించిన సేవలను గురించి వక్తలు మాట్లాడుతూ అభినందించారు. ఈ సందర్భముగా కమిషనర్ గంగా ప్రసాద్ మాట్లాడుతూ తానూ చేయాలనుకున్న ముఖ్యమైన నాలుగు పనులను చేయలేక పోయానని ఆవేదన వ్యక్తం చేశారు, మునిసిపల్ చైర్మన్‌తో పాటు కౌన్సిలర్లు,తెలుగుదేశం పార్టీ నేతలు,మునిసిపల్ సిబ్బంది కమిషనర్‌ను ఘనంగా సన్మానించి సత్కరించారు,ఈ వీడుకోలు సభలో వైస్ ప్రెసిడెంట్ చిన్ని సత్యనారాయణ, కౌన్సిలర్లు మిజురు రామకృష్ణ రెడ్డి, శరత్ గౌడ్, పొన్న ప్రసాద్ ,బందిలి మహేష్ .మునుస్వామి,కాళహస్తి బాబురావు, కళత్తూరు సునీల్ రెడ్డి అలాగే తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి, కళత్తూరు శేఖర్ రెడ్డి, పట్టణ టీడీపీ అధ్యక్షుడు ఆకుతోట రమేష్, కార్యదర్శి కిషోర్, నాయుడుపేట కమిషనర్ జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వరద బాధితులకు లక్ష విరాళం

**- శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీ సిటీ శ్రీనివాస కన్స్ట్రక్షన్ అధినేత శ్రీనివాస్ విజయవాడ వరద బాధితులు సహాయార్థం లక్ష రూపాయలు చెక్కును శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు జి విజయకుమార్ ద్వారా శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జి గోపీనాథ్ ఎంఎం వాడ మధు. గుత్తా విజయ నాయుడు, నింద్ర సుధాకర్, తెలుగుదేశం నాయకులు పాల్గొనడం జరిగింది.

## కడివేడు గ్రామంలో పౌష్టికాహార మాసోత్సవం



**గూడూరు, మేజర్‌న్యూస్:** పౌష్టికాహారంతో ఆరోగ్యవంతమైన పిల్లలు జన్మిస్తారని ఎసిడి పిఓ జ్యోతి కిరణ్ పేర్కొన్నారు. చిల్లకూరు పరిధిలోని కడివేడు అంగన్వాడీ కేంద్రంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలకు పౌష్టికాహార లోపం పిల్లలపై ప్రభావం చూపుతందన్నారు. దీనికతోడు రక్తహీనతతో పిల్లలు అనారోగ్యంతో పుట్టే అవకాశం ఉందన్నారు. దీని నివారణకు ప్రభుత్వం బలవర్ధకమైన ఆహారం అంగన్‌వాడీల ద్వార అందిస్తుందని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే ఆడపిల్లలకు చదువు ముఖ్యమని ఆడపిల్లలను చదివించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపరవైజర్ రేణుకమ్మ అంగన్వాడీ కార్యకర్తలు సుగుణ, రాధమ్మ, భారతి, పద్మావతి, దేవసేన ఆశా వర్కర్లు, అంగన్వాడీ ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన బస్సు సర్వీసును ప్రారంభించిన నియోజకవర్గ ఇన్చార్జ్ పిఎస్ మునిరత్నం



**కుప్పం, మేజర్ న్యూస్:** నూతన బస్సు సర్వీసులను టిడిపి కుప్పం నియోజకవర్గ ఇన్చార్జ్ పిఎస్ మునిరత్నం ప్రారంభించారు. బుధవారం స్థానిక కుప్పం ఆర్టిసి డిపోలో కుప్పం-తిరుపతి నూతన బస్సు సర్వీసులను పూజా కార్యక్రమాన్ని నిర్వహించన కుప్పం నియోజకవర్గ ఇన్చార్జ్ పిఎస్ మునిరత్నం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.. ప్రజల సౌకర్యార్థం నూతన బస్సు సర్వీసులను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని పిఎస్ మునిరత్నం తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు, కార్యకర్తలు, ఆర్టీసీ డిపో మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సు సీటు తెచ్చిన తంటా.. ఇరు వర్గాల ఘర్షణ

**పుంగనూరు, మేజర్ న్యూస్:** పుంగునూరు పరిసర ప్రాంతమైన మొరంపల్లిగ్రామం కుచెందిన రెడ్డి ప్రసాద్(18) ఎన్ సి వి కాలేజ్ లో డిగ్రీ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు మంగళవారం సాయంత్రం కాలేజీ ముగించుకుని పుంగనూరు నుండి రాయలపేట వెళ్లే ప్రైవేట్ బస్సులో సాయంత్రం నాలుగు గంటల 30 నిమిషాలకు పుంగునూరు ప్రైవేట్ బస్టాండ్ నందు ఎక్కి సీట్ లో కూర్చున్నాడు సీట్లో లో నుండిలేవవలసిందిగా కొంతమంది కోరారు. రెడ్డి ప్రసాద్ సీట్ లో నుండి లేవకపోవడంతోకొంతమంది అతని చితకబాదారు ప్రస్తుతం రెడ్డి ప్రసాద్ ప్రభుత్వ గవర్నమెంటు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు.

## టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పళ్ళ శ్రీనివాస్‌ని కలిసిన మాజీ ఎమ్మెల్యే ఎస్సీవి నాయుడు



18సీటీఆర్06

శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావుని విజయవాడలో శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు యస్సి వి నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాస్ రావుని శాలువాతో సత్కరించి, అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గోగినేని భాస్కర్ నాయుడు, పామంజి సుబ్రహ్మణ్యంలు పాల్గొన్నారు.

## ఐటిఐలో నాలుగో విడత ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** వెదురుకుప్పం ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో 2024-2025 సంవత్సరానికి గాను నాలుగవ విడత ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కే భైరవుడు తెలిపారు. దరఖాస్తులు చేసుకోవలసిన అభ్యర్థులు సెప్టెంబర్ 26వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు ఐటిఐ ఏపీ జి ఓ వి ఇన్ వెబ్సైట్ నందు అప్లై చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు సెప్టెంబర్ 27 తేదీ మధ్యాహ్నం మూడు గంటల లోపు ఐటిఐ వెదురుకుప్పం నందు హాజరై తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను పరిశీలించుకోవాలన్నారు. పరిశీలించుకున్న విద్యార్థులు సెప్టెంబర్ 28వ తేదీ ఉదయం 10 గంటలకు వెదురు కుప్పం ప్రభుత్వ ఐటిఐ నందు జరుగు ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు. ఇటువంటి కాల్ లెటర్స్ పంపబడవు అని ప్రిన్సిపాల్ తెలిపారు.

# ప్లాస్టిక్ రహిత నగరంగా తిరుపతి

**- రూ.7లక్షలకు పైగా భారీగా జరిమానాలు విధింపు**

**- ఆకస్మిక తనిఖీలు చేసిన కమిషనర్**



**తిరుపతి, మేజర్‌న్యూస్:** ప్లాస్టిక్ రహిత నగరంగా తిరుపతిని తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. బుధవారం తెల్లవారుజాము నుండి నగరంలోని పలుప్రాంతాల్లో కమిషనర్ నగరపాలక సంస్థ సిబ్బందితో కలసి దుకాణాల్లో అకస్మిక తనిఖీలు నిర్వహించారు. నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు కలిగిన దుకాణదారులకు సుమారు ఏడు లక్షలకు పైగా భారీ జరిమానాలు విధించారు. నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్బంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో నిషేధిత ప్లాస్టిక్ వినియోగం ఎక్కువగా పిర్యాదులు వస్తున్నాయని అన్నారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా ఈ తనిఖీలు నిర్వహించామని తెలిపారు. మేజర్‌గా ఉన్న మూడు హోల్ సేల్ దుకాణాల్లో ఎక్కువగా నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు స్వాధీనం చేసుకుని, భారీగా జరిమానాలు విధించడం జరిగిందన్నారు. హోల్ సేల్ దుకాణాల నుండి తెచ్చి చిన్న చిన్న దుకాణల్లో విక్రయిస్తున్నారని అన్నారు. అందువల్ల హోల్సేల్ దుకాణాలపై తనిఖీలు నిర్వహించి వారికి వద్ద నుండి అమ్మకాలు జరగకుండా చర్యలు చేపడుతున్నామని అన్నారు. 120 మైక్రాన్ల కంటే ఎక్కువ ఉన్న ప్లాస్టిక్ కవర్లు, తదితర ప్లాస్టిక్ వస్తువులు వినియోగించరాదని అన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ ప్లేట్స్, స్పూన్స్, ప్యాకింగ్ కవర్స్, అమ్మితే దుకాణల లైసెన్సు రద్దు చేస్తామని హెచ్చరించారు. బయో డిగ్రిడేబుల్ కవర్లు అమ్మాలని దుకాణదారులకు సూచించారు. అధిక మొత్తం లో ప్లాస్టిక్ కవర్లు అమ్మే దుకాణలపై లక్షల్లో ఫైన్ లు వేశామని చెప్పారు. ఒక దుకాణానికి 2.90 లక్షల రూపాయల భారీ జరిమాన విధించామని అన్నారు. అలాగే నగరంలోని పలు దుకాణాలకు జరిమానాలు విధించామని అన్నారు. ప్రజలు కూడా పేపర్ కవర్స్, జ్యూట్ బ్యాగ్స్ ను ప్రజలు ఎక్కువగా వినియోగించాలని కోరారు. ప్లాస్టిక్ రహిత నగరంగా తిరుపతిని తీర్చిదిద్దేందుకు అందరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీల్లో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, శానిటరీ సూపర్వైజర్లు చెంచయ్య, సుమతి, తదితరులు ఉన్నారు.

## నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా పేదలకు అన్నప్రసాదాలు పంపిణీ



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ నేతృత్వంలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మన ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించకుని వారం రోజుల సేవా కార్యక్రమాల్లో భాగంగా "పేదలకు న్యూట్రిషన్ ఫుడ్ పంపిణీ, వృద్ధులకు, మహిళలకు దుస్తులు పంపిణీ, పాఠశాల విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేయడం జరుతున్నదని, తొట్టంబేడు మండలం బసవయ్యపాలెం పంచాయతీలో పాఠశాల విద్యార్థులకు, అంగన్వాడి పిల్లలకు, గ్రామస్తులకు, గిరిజన కాలనీ వాసులకు, పేద ప్రజలకు సుమారుగా 500 మందికి న్యూట్రిషన్ ఫుడ్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ మాట్లాడుతూ వారం రోజులుగా జరుగుతున్న ప్రియతమ మహానేత శ్రీ నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను సేవా పర్ నిర్వహిస్తున్న బీజేపీ భారత ప్రధాని నరేంద్రమోదీ 74వ పుట్టినరోజును భారత దేశం మొత్తం ఘనంగా పలు సేవా కార్యక్రమాలు జరుపుకుంటున్నారని కోలా ఆనంద్ తెలిపారు. ఈసందర్భంగా ప్రముఖులు, సన్నిహితులు, అభిమానులు సామాజిక మాధ్యమాల ద్వారా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారని కోలా వెల్లడించారు. మోదీ పుట్టినరోజు వేడుకలను సేవా పర్ బీజేపీ నిర్వహిస్తుంది. 1950 సెప్టెంబరు 17న గుజరాత్‌లోని మెహసానా పట్టణంలో జన్మించిన నరేంద్ర దామోదరదాస్ మోడీ అంచెలంచెలుగా ఎదుగుతూ గుజరాత్ ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానిగా మూడోసారి ఎన్నిక కావడం దేశ ప్రజల అదృష్టమని కోలా ఆనంద్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ శ్రీకోలా ఆనంద్, జిల్లా సెక్రెటరీ, అసెంబ్లీ పార్టీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, రాష్ట్ర ఓబీసీమోర్చా సభ్యులు ఎస్వీ రమణ, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళీ నాయుడు, వేదం కృష్ణయ్య, కిసాన్ మోర్చా అధ్యక్షులు చొక్కని రవిచంద్ర, యువమోర్చా ప్రధానకార్యదర్శి సురా బిందు కుమార్, పెద్దపాలెం రవి అచ్చారి, పెద్దదాసరి శివారెడ్డి, పుచ్చకాయలు రమేష్ యాదవ్, సింగమాల కుమార్, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి ఎం. కిశోర్ రెడ్డి, కదూరు సమంత్, గ్రాస్తులు, పాఠశాల విద్యార్థులు పాల్గొని ఈ సందర్భంగా నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని అయకు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్‌జిఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు




**ఓజిలి, మేజర్ న్యూస్:** విద్యార్థులకు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎస్‌జిఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీల ఎంపికలు ఈనెల 19,20,21తేదీల్లో ఓజిలి జడ్పీ ఉన్నత పాఠశాల మైదా నంలో నిర్వహించనున్నట్లు బుధవారం ఎంఈఓ శైలజా, ఎంఈఓ (2) చంద్రశేఖర్, ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ శైలజా మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించాలని శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం ఉంటుందని, క్రీడల వల్లే మేదస్సు పెరుగుతుందని అన్నారు. అదే విధంగా ఆటలో రానిస్తే ఆరోగ్యంతో పాటు మేదస్సు వస్తుందన్నారు. మండల స్థాయిలో జరుగుతున్నట్లు వారు తెలియజేశారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, చెస్, బాడ్మింటన్, యోగా, అథ్లెటిక్స్, క్రీడాంశాలను అండర్-14, అండర్-17 విభాగాల కింద విద్యార్థులకు ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీల్లో ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల విద్యార్థులు పాల్గొనవచ్చునని, అయితే పాల్గొనే వారు అకడమిక్ మానిటరింగ్ యాప్లో పేర్లు రిజిష్టర్ చేసుకోవాలని మండల ఎస్ జి ఎఫ్ సమన్వయకర్త ఎ.హరి బాబు తెలిపారు.యు -14 విభాగంలో 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ మధ్య చదువుతూ ఉండాలని తెలియజేశారు.వారు 01-01 2011 తర్వాత జన్మించి ఉండాలని వారు తెలిపారు. యు-17 విభాగంలో పాల్గొనే విద్యార్థులు 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ మధ్య చదువుతూ ఉండాలి. 01-01-2008 తర్వాత జన్మించి ఉండాలని వారు అర్హులు అవుతారు అని తెలిపారు. వివరాల కొరకు 9618487664 సంప్రదించవలసిందిగా తెలియజేశారు.ఆయా పాఠశాల విద్యార్థిని విద్యార్థుల ప్రధానోపాధ్యాయులు సకాలంలో పంపించి క్రీడలను విజయవంతం చేయాలని ఎంఈఓ శైలజా, ఎంఈఓ 2 చంద్రశేఖర్ కోరారు.

## టాస్క్ ఫోర్స్ డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన మురళీధర్

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** తిరుపతి ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్స్ (ఆర్ఎస్ఏ ఎస్టీఎఫ్) డీఎస్పీగా మురళీధర్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన గతంలో టాస్క్ ఫోర్స్ లో డీఎస్పీ గా పని చేసి ఫిబ్రవరి లో ప్రొద్దుటూరు డీఎస్పీగా బదిలీ అయ్యారు. మరోసారి ఆయనకు టాస్క్ ఫోర్స్ కు బదిలీ కావడంతో బుధవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. తరువాత ఆయన టాస్క్ ఫోర్స్ ఆర్ ఎస్ ఐ లు, ఇతర సిబ్బందితో సమావేశమయ్యారు. టాస్క్ ఫోర్స్ కు ఆయన మరోసారి రావడం పట్ల అధికారులు, సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.



# రావణ బ్రహ్మ వాహనంపై విఘ్నేశ్వరుని దర్శనం



ఐరాల, మేజర్‌న్యూస్: కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానంలో 7 నుంచి జరుగుతున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం రావణ బ్రహ్మ వాహనంపై వరసిద్ధి వినాయక స్వామి వారు కాణిపాకం గ్రామ పురవీధులు గుండా ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇచ్చారు. మంగళవారంతో నవదిన బ్రహ్మోత్సవాలు వైభవంగా ధ్వజారోహణముతో ముగిశాయి. తిరిగి బుధవారం నుంచి ప్రత్యేక ఉత్సవాలు ఆరంభమయ్యాయి. రావణబ్రహ్మ వాహనం వరసఉత్సవ ఉభయదార్లుగా బొమ్మసముద్రం, లక్ష్మంబ పురం, సంతపల్లి, ద్వారాకాపురం, కురప్పల్లి,సిద్ధంపల్లి ముద్దు రామాపురం వంటి గ్రామస్థులు ఉభయ దారులుగా వ్యవహరించారు. ఈమేరకు ఆలయ ఉభయదార్లు పగలు స్వామివారి మూలవిరాట్‌కు వివిధ రకాల పరిమిళ సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు. అదేవిధంగా ప్రధాన ఆలయంలో గర్భాలయం, అంతరాలయం, అర్థమండపం, అనివేటి మండపం, బంగారు ధ్వజస్థంభం శుభద మండపం, వంటి ప్రదేశాలను వివిధరకాల పరిమిళ పుష్పాలతో, మామిడి తోరణాలతో, అరటి బొద్దెలుతో సుందరంగా అలంకరించారు. అనంతరం రాత్రి వివిధ రకాల పరిమిళ పుష్పాలతో రంగు రంగుల విద్యుత్ దీపాలతో శోభయమానంగా అలంకరించిన రావణబ్రహ్మ వాహనంపై వరసిద్ధి వినాయక స్వామి వారి ఉత్సవ మూర్తులను ఉంచి కాణిపాకం పురవీధులు గుండా మంగళ వాయిద్యాలు, నడుమా బాణసంచాలు పేలుస్తూ ఘనంగా ఊరేగుతూ భక్తులను అలరించారు. ఈకార్యక్రమంలో ఈఓ పట్టెం గురుప్రసాద్, ఏఈఓలు విద్యాసాగర్ రెడ్డి, రవీంద్రబాబు, ఎస్పీ క్రిష్ణా రెడ్డి, హరి మాధవరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు యస్.సోమశేఖర్, ఉప ప్రధాన అర్చకులు కె.ధర్మేశ్వర్ గురుకుల్, ఈఈ వెంకట నారాయణ, ఆలయ సూపర్ డెంట్లు కోదండపాణి, వాసులతో పాటు ఆలయ సిబ్బంది, ఆలయ అర్చకులు, ఆలయ ఉభయదార్లు, వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# గరుడ సేవ ఏర్పాట్లపై అదనపు ఈఓ సమీక్ష



తిరుమల, మేజర్‌న్యూస్: శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలకు కేవలం రెండు వారాలు మాత్రమే సమయం ఉన్నందున, అక్టోబర్ 8వ తేదీన జరగనున్న గరుడసేవ కోసం అన్ని విభాగాల ఏర్పాట్లపై అదనపు ఈఓ సిహెచ్ వెంకయ్య చౌదరి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనంలో బుధవారం సాయంత్రం అదనపు ఈఓ సమీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగా గ్యాలరీలలోనికి ప్రవేశం, నిష్క్రమణ, హోల్డింగ్ పాయింట్లు, అన్నప్రసాద వితరణ, యాత్రికుల రద్దీ నిర్వహణ, పోలీసుల భద్రత, శ్రీవారి సేవకుల సేవలు, అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచడం, భక్తుల రవాణా, పార్కింగ్, బారికేడింగ్ తదితర అంశాలపై అదనపు ఈవో సుదీర్ఘంగా సమీక్షించారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలకు భారీ సంఖ్యలో వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, మెరుగైన సమాచారం కోసం విస్తృత ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

భక్తుల సౌకర్యార్థం వయో వృద్ధులు దివ్యాంగులు, చిన్నపిల్లల తల్లిదండ్రులతో సహా అన్ని ప్రత్యేక దర్శనాలను రద్దు చేయడంతో పాటు, అన్ని ఆర్జిత సేవలను టీటీడీ రద్దు చేసిందని చెప్పారు. అక్టోబర్ 7వ తేదీ రాత్రి 9 గంటల నుండి అక్టోబర్ 9 ఉదయం 6 గంటల వరకు రెండు ఘాట్ రోడ్లలో ద్విచక్ర వాహనాల రాకపోకలను నిషేధించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో టీటీడీ సిఇ సత్యనారాయణ, తిరుమలలోని వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# స్కిట్ కళాశాలకు పూర్వ వైభవం

**శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**



(శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:

శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి బుధవారం పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జరిగిన భూముల రిజిస్ట్రేషన్ లపై సమగ్ర విచారణ జరిపించి న్యాయ విచారణ చేపిస్తామని తెలిపారు. నియోజక వర్గాన్ని వంద రోజుల్లో అభివృద్ధి పథంలో నడుపుతున్నా మని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. సుమారు 10 కోట్ల రూపాయలు పనులు వివిధ దశల్లో జరుగుతున్నట్లు తెలిపారు. శ్రీకాళహస్తి ఆలయంలో 25 వేల రాహు కేతు పూజలు జరిగేలా చేయడమే లక్ష్యమని, మాస్టర్ ప్లాన్ అమలు చేస్తామని పేర్కొన్నారు. తన తండ్రి మానసిక పుత్రిక అయిన స్కిట్ కళాశాలను ఆరు నెలల్లో జేఎన్టీయూ విలీనం చేయనున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కొలువు తీరి వందరోజులైనా సందర్భంగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఉరందరు లోని స్వగ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ గత వంద రోజుల్లో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ఐదేళ్లలో చేయనున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు గురించి తన లక్ష్యాలను వివరించారు.

తాము అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సహకారంతో మున్సిపాలిటీ కి 50 లక్షలు మంజూరు చేయించి, డ్రైనేజీలు షిల్ట్ తొలగింపు పనులు చేసి వరద ముప్పు లేకుండా చేశామన్నారు. గ్రామాల్లో తాగునీటి కొరత నివారణకు బోర్లు వేయించామన్నారు. అంధకారంలో ఉన్న గ్రామాల్లో వీధిలైట్లు వేయించామన్నారు. ప్రతి పంచాయతీలో శానిటేషన్ ప్రతినిత్యం చేస్తూ వాటి పర్యవేక్షణకు వినూతనంగా వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేశామన్నారు. శ్రీ కాళహస్తి ఆలయంలో పెను మార్పులు తెచ్చామని, నాలుగు మాడ వీధుల్లో రాజకీయ బ్యానర్లు నిషేధించామన్నారు. ఆలయ ఆదాయాన్ని వందరోజుల్లో నాలుగు కోట్లు వచ్చేలా చేసామన్నారు. రానున్న రోజుల్లో శ్రీకాళహస్తి ఆలయంలో రాహు కేతు పూజలు 25 వేలు నుంచి 30 వేల వరకు జరిగేలా చర్యలు చేపడుతామన్నారు. తన తండ్రి స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి మానసిక పుత్రిక అయిన స్కిట్ కళాశాలను జేఎన్టీయూలో విలువచేసేలా జీవో తీసుకొస్తున్నట్లు మరో ఆరు నెలల్లో విలీనం ప్రక్రియ జరుగుతుందన్నారు. మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అక్రమాలపై విచారణకు ఈడీ, ఐటి శాఖలను కోరుతున్నట్లు తెలిపారు. అవినీతి అక్రమాలు కేసులుకి సంబంధించి మరో ఆరు నెలల్లో మాజీ ఎమ్మెల్యేని అరెస్టు చేస్తారన్నారు. టెంపుల్ మాస్టర్ ప్లాన్ పనులు అడ్డంకులు తొలగించి పనులు వేగవంతం చేయనున్నట్లు తెలిపారు. శ్రీకాళహస్తిలో మట్కా బెట్టింగులు, గంజాయి వంటి అక్రమ వ్యాపారాలపై ఉక్కు పాదం మోపుతున్నామని త్వరలోనే అక్రమాలకు పాల్పడే వారిని అరెస్టు చేస్తామన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీఎం సూర్య ఘర్ ముఫ్ట్ బిజిలి యోజన పథకంను సద్వినియోగం చేసుకోవాలి

**చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్: ప్రభుత్వ సబ్సిడీతో గృహాలకి ఇంటి పైకప్పు మీద సోలార్ రూఫ్ టాప్ నెలకొల్పుటకు పీఎం సూర్యఘర్ ముఫ్ట్ బీజిలి యోజన కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. బుధవారం సాయంత్రం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరము నందు పిఎం సూర్యఘర్ ముఫ్ట్ బీజిలి యోజన పథకం అమలుపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ ఛైర్మన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిఎం సూర్య ఘర్ ముఫ్ట్ బీజిలి యోజన పథకం గృహ వినియోగదారులకి మాత్రమే వర్తిస్తుందని తెలిపారు. ఈ పథకం ద్వారా లబ్ధి పొందేందుకు సంబంధిత అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ పథకం కింద లబ్ధి పొందేందుకు www.pmsuryaghar.gov.inలో రిజిస్టర్ చేసుకొని ప్రభుత్వ రాయితీ ద్వారా గృహ వినియోగదారులు సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవచ్చున్నారు. గృహ వినియోగదారులకు ప్రభుత్వం సోలార్ రూఫ్ టాప్ ప్లాంట్ సామర్థ్యం 1 కిలో వాట్‌కు నెలకు 120 యూనిట్ల చొప్పున వినియోగదారునికి ఏడాదికి రూ 8000, 2 కిలో వాట్ల కు నెలకు 240 యూనిట్ల చొప్పున వినియోగదారునికి ఏడాదికి రూ 20000, మూడు కిలో వాట్ల కు నెలకు 360 యూనిట్ల చొప్పున వినియోగదారునికి ఏడాదికి రూ.32,400 ఆదా అవుతుందని తెలిపారు. ఒక కిలో వాట్ కింద రూ.30 వేలు, 2 కిలో వాట్స్ కింద రూ.60 వేలు, త్రీ కిలో వాట్స్ కింద రూ.78వేలు ప్రభుత్వ సబ్సిడీ అందిస్తుందన్నారు. ఇంటి పైకప్పు పైన కనీసం 10 చ.మీ. 100 చ.అడుగుల స్థలములో 1 కిలో వాట్ ప్లాంటుని ఏర్పాటు చేయవచ్చునని తెలిపారు. ఈ పథకానికి తక్కువ వడ్డీకి సుమారు ఏడు బ్యాంకులు ఋణాలు ఒక సంవత్సరంలోపు 50,000 గృహాలకు జిల్లాలో రాయితీ ద్వారా సోలార్ రూఫ్ టాప్ ప్లాంట్లు ఏర్పాటు చేయుటకు లక్ష్యాన్ని నిర్దేశించి జిల్లా స్థాయి కమిటీ సభ్యులకు, సంబంధిత అధికారులకి తగు సూచనలు చేశారు. అదేవిధంగా జిల్లాలో ప్రజలు, వివిధ శాఖల ఉద్యోగులు ఈ పథకమును వినియోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలు, భవనాల మీద సోలార్ రూఫ్ టాప్ నెలకొల్పుట సంబంధిత అంశాలపై చర్చించారు. పిఎం సూర్య ఘర్ ముఫ్ట్ బీజిలి యోజన పథకం అమలు తీరును పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. చిత్తూరు జిల్లాలో ఇప్పటి వరకు ఈ పథకం కింద లబ్ధి పొందేందుకు 18,401 వినియోగదారులు నమోదు చేసుకోగా 1,094 అప్లికేషన్లు సబ్మిట్ చేయడం జరిగిందని, 1,078 అప్లికేషన్లు ఆమోదించడం జరిగిందని డెవలప్మెంట్ ఆఫీసర్ నెడ్ క్యాప్ వారు వివరించారు. అనంతరం పిఎం సూర్యఘర్ ముఫ్ట్ బీజిలి యోజన పథకంకు సంబంధించిన గోడ పత్రికలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో కమిటీ సభ్యులు జెడ్పి సిఈఓ గ్లోరియా, డిఆర్‌డిఎ పిడి తులసి, డిపిఒ లక్ష్మి, ఎల్‌డిఎం హరీష్, ఎపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఈ సురేంద్ర నాయుడు, నెడ్ క్యాప్ డెవలప్మెంట్ ఆఫీసర్ అబ్దుల్ గయాజ్, జడ్పీటీసీ బంగారుపాళ్యం సోమశేఖర తదితరులు పాల్గొన్నారు.


## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో తిరుపతి జిల్లాలోని

కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

గూడూరు నియోజకవర్గం :

1. చిల్లకూరు, 2. కోట

వెంకటగిరి నియోజకవర్గం :

1. డక్కలి, 2.బాలాయపల్లి

సత్యవేడు నియోజకవర్గం :

1.సత్యవేడు, 2. బి.ఎన్.కండ్రిగ, 3. నాగలాపురం, 4. పిచ్చాటూరు, 5. నారాయణవనం

చంద్రగిరి నియోజకవర్గం :

1.పాకాల, 2.చిన్న గొట్టికల్లు, 3.ఎర్రవారి పాలెం

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## ఆవు తొక్కి వ్యక్తికి గాయాలు

**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** మండలంలోని పెద్దకొండామర్రి గ్రామపంచాయతీ కోటూరు కు చెందిన చంద్రశేఖర్(75) ను పశువు తొక్కడం తో కాళ్ళకు రక్తగాయాలైనాయి.బాదితుని బంధువుల వివరాల మేరకు కోటూరుకు చెందిన చంద్రశేఖర్(75) ప్రతిరోజూ తన పశువులకు ఉదయాన్నే కుడితి ఏర్పాటు చేసి పదకొండు గంటలకు మేతకు తోలుకొని వెళ్ళేవాడు. బుధవారం పశువులను మేతకు తోలుకుని వెళ్తుండగా అందులో ఒక పశువు ఎదకు వచ్చినది.ఆ పశువు ఉన్నట్లుగానే చంద్దశేఖర్ పైకి ఎక్కింది.చంద్రశేఖర్ నిలువరించుకోలేక పశువు కిందపడ్డాడు.పశువు అతన్ని బాగా తొక్కినది.కుడికాలు పిక్కభాగము చీలి రక్తగాయము అయినది,ఎడమకాలు మోకాలివద్ద రక్తగాయమై వాపు వచ్చినది. వెంటనే చౌడేపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తీసుకొని వచ్చారు. అక్కడ వైద్యులు ప్దథమ చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం పుంగనూరుకు తరలించారు.



## ఉద్యోగులకు వంటలు పోటీలు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం హోం సైన్స్ విభాగంలో, పోషణ మాసం ఉత్సవాలలో భాగంగా టీచింగ్ నాన్ టీచింగ్ ఉద్యోగులకు బుధవారం వంటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పూర్ణం కుడుములు, రాగి మునగాకు రొట్టెలు, నల్లేరు పచ్చడి, తంగేడు పువ్వులతో టి, క్యాబేజీ పులావ్, తాటి బెల్లం కుడుములు హెల్తీ జావా మొదలైన వంటకాలను ప్రదర్శించారు. కుడుములు ఆవిరికి ఉడకబెట్టడం ఆరోగ్యానికి మంచిదన్నారు. రాగి పిండి మునగాకులో ఐరన్ క్యాల్షియం వంటి విటమిన్లు పుష్కలంగా ఉంటుందన్నారు. తంగేడు పువ్వులలో రోగ నిరోధక శక్తిని పెంపొందించేటువంటి లక్షణాలు ఉన్నాయని పేర్కొన్నారు. హెల్తీ జావాలో నల్ల నువ్వులు, ఉద్దిపప్పు, సగ్గుబియ్యము నట్స్ ఉపయోగించి చేయడం వలన అవి మనక ఎముకలకు బలాన్ని చేకూరుస్తాయన్నారు. ఈ కార్యక్రమానికి జడ్జిగా డాక్టర్ బిందు హోమ్ సైన్స్ విభాగాధిపతి, ప్రొఫెసర్ కిషోర్ బయోటెక్నాలజీ విభాగము ప్రొఫెసర్ అరుణ సీనియర్ ఆచార్యులు, డాక్టర్ జి శిరీష వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో హోమ్ సైన్స్ కు చెందినటువంటి అధ్యాపకులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్వచ్ఛత హీ సేవ క్యాంపియన్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్న్యూస్ :** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం లోని మహిళా అధ్యయన కేంద్రం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.ఉమాదేవి ఆధ్వర్యంలో ఎస్వీ నగర్ పెరుమాళ్ పల్లెలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు స్వచ్ఛత హీ సేవ క్యాంపియన్ నిర్వహించారు. వేస్ట్ టు బెస్ట్ అన్న అంశం పైన విద్యార్థిని విద్యార్థులతో పనికిరాని వస్తువులతో ఇంటీరియర్ డెకరేషన్ కోసం తోరణాలు, పెన్ను స్టాండ్లు చిన్ని హౌసెస్ లాంటివి తయారు చేయించారు. ఇంకా ఎలాంటి వస్తువులను ఉపయోగించి మరికొన్ని వస్తువులను తయారు చేయవచ్చో తెలుపుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఎలా ఉంచుకోవాలో తెలిపారు. ఈ కార్యక్రమము పాఠశాల టీచర్ రెడ్డి సునీత సౌజన్యం లో జరిగింది,మహిళా అధ్యయన కేంద్ర ప్రాజెక్ట్ అసిస్టెంట్ డాక్టర్ ఎం. ఇంద్రాణి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




## మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలకు దరఖాస్తుల ఆహ్వానం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** డిసెంబర్ 8 తేదీన నిర్వహించనున్న నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వి శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తులు ఆగస్టు ఐదు నుంచి ప్రభుత్వ పరీక్షల కార్యాలయ వెబ్సైట్లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఈనెల 24వ తేదీ లోపల సంబంధిత విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రింటెడ్ నామినల్ రోల్ ఒరిజినల్ ఎస్బిఐ కలెక్ట్ రసీదును సంబంధిత జిల్లా విద్యా శాఖాధికారి వారి కార్యాలయంలో ఈనెల 27 తేదీ లోపల సమర్పించాలని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మునిసిపల్, ఎయిడెడ్, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలు వసతి సౌకర్యం లేని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలలలో 8వ తరగతి చదువుచూ, కుటుంబ సంవత్సరాదాయం రూ.3,50,000/- లోపు ఉన్న విద్యార్థులు అందరూ ఈ పరీక్ష అర్హులని తెలిపారు. నమోదు చేసే సమయంలో విద్యార్థి ఆధార్ కార్డ్ లో ఉన్న విధంగానే విద్యార్థి పేరు, పుట్టిన తేదీ మరియు తండ్రి పేరు నమోదు చేసుకోవాలన్నారు. పరీక్ష రుసుము ఓ.సి, బి.సి విద్యార్థులకు రూ.100/- యస్.సి. యస్.టి విద్యార్థులకు రూ.50/ ఎస్బిఐ కలెక్ట్ లింకు ద్వారా మాత్రమే చెల్లించాలని తెలిపారు. మరిన్ని వివరాలకు ప్రభుత్వ విద్యాశాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు.

## వరద బాధితులకు చేయూత

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** విజయవాడ వరద బాధితులకు నిత్యవసర%అ% సరుకులు అందించి బాధితులకు అండగా నిలుస్తున్నారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు నేతృత్వంలో నిత్యావసర వస్తువులు సేకరణ చేపట్టారు. ఇందులో భాగంగా బుధవారం కేఎంకే లోకేష్ వంద కేజీల పసుపు ను ఎమ్మెల్యే ఆరణి కి అందచేశారు. దాతలు అందజేసిన నిత్యవసర సరుకులను త్వరలో వరద బాధితులకు అందజేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షులు రాజారెడ్డి, సుధాకర్, శ్రావణ్ పాల్గొన్నారు.

## ప్రథమ చికిత్సపై సానిటేషన్ వర్కర్స్ కు అవగాహన

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** స్వచ్ఛతాహి సేవ అభియాన్ లో భాగంగా ఎన్ఎస్ఎస్ బ్యూరో, మహిళా అధ్యయన విభాగం ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మా సిటికల్ టెక్నాలజీ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం మహిళా యూనివర్సిటీలో ఉన్న శానిటేషన్ వర్కర్స్ కి ప్రాథమిక చికిత్స పైన శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ ప్రో.విద్యావతి మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితులలో చేసే ప్రథమ చికిత్స వలన పరిస్థితి తీవ్రం కాకుండా ఉండి ప్రాణాలు కాపాడే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. అయితే దీనికి కొంత నైపుణ్యం, అవగాహన అవసరమని అందుకే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. అనంతరం స్విమ్స్ ఇంటర్నల్ మెడిసిన్ విభాగం నుండి విచ్చేసిన డాక్టర్ మనోజ్ ఈ అంశం పై అవగాహన కల్పిస్తూ,శానిటేషన్ వర్కర్లు ప్రతిరోజు ఆరోగ్యానికి హాని కలిగించే పరిస్థితులలో పని చేస్తూ ఉంటారు కాబట్టి వారు ప్రాథమిక శికిత్స పద్ధతులపై అవగాహన కలిగి ఉండడం చాలా ముఖ్యమని, దీని ద్వారా స్వీయ సంరక్షణతో పాటుగా, ఇతరులకు సాయం అందించే సామర్థ్యం కలిగి ఉంటారని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గుండెపోటు, పాము, తేలు వంటి విషపురుగుల కాట్లకు గురి అయినప్పుడు తీసుకోవలసిన చర్యలు గురించి వివరించారు. పాములన్నీ విషసర్పాలు కావనీ, పాము విషం కన్నా



చాలామంది షాక్ తోనే ప్రాణంమీదకి తెచ్చుకుంటారనీ, అలాంటి పరిస్థితులలో ఆలస్యం చేయక, పాముకాటుకు గురిఅయిన భాగాన్ని, కుదుపులుకు గురి కాకుండా చేసి వెంటనే వైద్యులను సంప్రదించాలి సూచించారు. అనంతరం డా.శిరీష మాట్లాడుతూ, బ్లీచింగ్ పౌడర్ కలిపి వాడకూడదని, ఏదైనా కాలిన గాయాలు అయితే వెంటనే ఆ భాగాన్ని డైరెక్ట్ గా కుళాయి నీళ్ళకింద పెట్టాలి కానీ, టూత్ పేస్ట్ వంటివి రాయకూడదని చెప్పారు. అలానేదోమకాటు నివారణకు కొబ్బరినూనె మంచి ఔషదం అని చెప్పారు. చివరిగా గుండె కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు వారి ప్రాణాలను కాపాడేందుకు చేసే అత్యవసర ప్రక్రియే సీ.పీ.ఆర్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారిణి డా.నీరజ, డా.సుజాత, వజిహ భను, 80 మంది శానిటేషన్ వర్కర్స్ పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి : టీటీడీ డీఈఓ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** సాధించాలని లక్ష్యం అలవర్చుకుని క్రమశిక్షణతో చదువుకుంటూ ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలని టిటిడి డీఈవో నాగరాజు నాయుడు పిలుపునిచ్చారు. బుధవారం కళాశాలలో మొదటి ఏడాది విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. చదువుకు అవసరమైన అన్ని వసతులు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకొని బాగా చదవాలన్నారు. ఎంతో సుదీర్ఘ చరిత్ర కలిగిన ఈ కళాశాలలో చదువుకున్న ఎందరో విద్యార్థులు ఈరోజు దేశ విదేశాలలో ఉన్నత స్థాయిలో రాణిస్తున్నారని గుర్తు చేశారు. కళాశాలలో విద్యార్థులకు అందిస్తున్న వసతులు సౌకర్యాలు కళాశాల చరిత్ర గురించి ప్రిన్సిపల్ డాక్టర్ నారాయణమ్మ విద్యార్థులకు



తెలియజేశారు. విశిష్ట అతిథులుగా డాక్టర్ డి ఎం ప్రేమావతి విచ్చేసి 33 టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్నాయని, అందులో మేలిమి బంగారం, మణిపూస వంటిది శ్రీపద్మావతి మహిళా కళాశాల అని కొనియాడారు. అప్పటి కార్యనిర్వాహణాధికారి శ్రీచెలికాని అన్నారావు చలువతో ఈ కళాశాల రూపుదిద్దుకున్నదన్నారు. డా.చిత్రపు స్వరాజ్యలక్ష్మి మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యతో బాటు వ్యక్తిత్వం కల వ్యక్తులుగా సమాజంలో వెలుగొందాలన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం కనుక ఆహారాన్ని వృధా చేయరాదని హాస్టల్ విద్యార్థినులకు సూచించారు. వ్యక్తికి విలువ అనేది చదువు, ఉద్యోగం, ఆస్తులను బట్టి రావు మంచి నడవడికను బట్టి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ కౌన్సిల్ ఇన్చార్జ్ డాక్టర్ బి జ్యోతి, డాక్టర్ జి భద్రమణి, అటానమస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఉమారాణి, అటానమస్ కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ విద్యుల్లత, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ సి భువనేశ్వరి దేవి, వార్డెన్ హేమలత, డిప్యూటీ వార్డెన్లు నాగ పద్మ, డాక్టర్ లక్ష్మి, డాక్టర్ వసుధ, డాక్టర్ సునీత, సుహాసిని, స్టూడెంట్ కౌన్సిల్ సభ్యులు, అధ్యాపకులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధికి ప్రగతి సంస్థ విరాళం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** విజయవాడ వరద బాదితులు సహాయార్థం ప్రగతి సంస్థ ఆద్వర్యంలో తిరుపతి పట్టణం శ్రీకాళహస్తి, రేణిగుంట ఏర్పేడు మండలాలలో విరాళాలు సేకరించి తిరుపతి జిల్లా కలెక్టర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి అంధించడం జరిగింది. ఈ సంధర్భంగా ప్రగతి డైరెక్టర్ కెవి రమణ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా విజయవాడ పరిసర ప్రాంతాలలో వరదలు రావడంతో ఊహించలేని విధంగా ఆస్తి. ప్రాణ నష్టాలు సంభవించడం జరిగింది. బాదితులకు ఆసరాగా నిలవాలన్న ఉద్దేశంతో ప్రగతి సంస్థ నాలుగు మండలాలలో విరాళాలు సేకరించడం జరిగింది. విరాళాలు ద్వారా శ్రీకాళహస్తి నియోజకవర్గం నుండి 75 వేలు రూపాయలను



చెక్ ద్వారా తిరుపతి జిల్లా కలెక్టర్కి అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగస్వాములైన సిబ్బందికి విరాళాలు అందచేసిన వారికి ప్రగతి సంస్థ తరుపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఏపిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం మహాసభ విజయవంతం చేయండి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి ఏపీటీఎఫ్1938 ఉపాధ్యాయ సంఘ సమావేశం మధ్యాహ్న భోజనం విరామ సమయంలో శ్రీకాళహస్తి బాలికల ఉన్నత పాఠశాలలో జరిగింది. ఈ సమావేశంలో అర్బన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి పద్మావతి, సుకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలోఅర్బన్ అధ్యక్షురాలు పద్మావతి మాట్లాడుతూ.. ఆదివారం తిరుపతి బాబూ జగ్జీవన్ రాం భవన్లో మహాసభను విజయవంతం చేయాలని కోరారు. భాధ్యత ప్రతి ఉపాధ్యాయులుపై ఉందని తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షుడు రేగంటి దేవానంద్ మాట్లాడుతూ ఈ మహాసభలో విద్యా వ్యవస్థలో సంస్కరణలు, ప్రాథమిక విద్యపై ప్రభావం ఉపాధ్యాయ సమస్యలు, పరిష్కారాలు, భవిషత్ కార్యక్రమాలు చర్చగోష్టిలో రాష్ట్ర అధ్యక్షులు, హృదయరాజు, ప్రధాన కార్యదర్శి చిరంజీవి సలహాలు, సూచనలు ఇవ్వనున్నారు. కనుక ఈ మహాసభకు ప్రతి ఒక్కరు హాజరై మహాసభ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ కార్యదర్శి ఇందిరమ్మ, రూరల్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి సరిత, మునికృష్ణ, సులోచన, పార్వతి. కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.



## 21న తూపిలిపాలెంలో స్వచ్ఛ సాగర్- సురక్షిత సాగర్



**వాకాడు మేజర్‌న్యూస్ :** వాకాడు మండలం తూపిలి పాలెంలో ఈనెల 21వ తేదీ అంతర్జాతీయ తీర పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా స్వచ్ఛ సాగర్- సురక్షిత సాగర్ కార్యక్రమము జరుగు తుందని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు వాటంగారి వెంకటరమణయ్య తెలిపారు. బుధవారం వాకాడు మండల తాసిల్దార్ రామయ్యకు, ఎంపీడీవో మనోహర్ గౌడ్, మర్యాదపూర్వకంగా వినతి పత్రం అందజే సి కార్యక్రమమునకు హాజరుకావాలని కోరారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో వెంకటరమణయ్య మాట్లాడుతూ మత్స్యకార సంక్షేమ సమితి, ఇన్ కాయిన్ సంస్థ ఆధ్వర్యంలో తూపిలి పాలెం లో స్వచ్ఛ సాగర్- సురక్షిత సాగర్ కార్యక్రమమును సంకల్పించి బీచ్ లో ఉన్న చెత్త, ప్లాస్టిక్ పర్యావరణ హానికరమైన ఇతర పదార్థాలను ఏరి వేసి కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమమునకు జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార విద్యా కమిటీ సెక్రెటరీ లక్ష్మణరావు, కొండూరు చిన్న వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## కోటమ్మ అమ్మవారి ఆలయాన్ని సందర్శించిన గొలగమూడి వెంకయ్య స్వామి శిష్యుడు



**కోట/వాకాడు మేజర్‌న్యూస్ :**కోట గ్రామంలోని గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ కోటమ్మ అమ్మ వారి ఆలయాన్ని భగవన్ శ్రీ గొలగమూడి వెంకయ్య స్వామి ప్రియ శిష్యులు తలుపూరు నారాయణ దాసు స్వామి సందర్శించి, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి, లక్ష్మి కవితమ్మ దంపతులు ఆధ్యర్యంలో ఘన స్వాగతం పలికారు. వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ పూర్ణ కుంభంతో ఆలయంలోనికి స్వాగతం పలికారు. మేళతాళాలు, మంగళ వాయిద్యాలు మద్య ఆలయం చుట్టూర ప్రధక్షిణలు చేసిన నారాయణ దాసు స్వామి కోటమ్మ అమ్మవారి సన్నిదిలోకి వెళ్లి అమ్మవారి దర్శించుకున్నారు. అమ్మవారి అనుగ్రహం పొందిన నారాయణ దాసు స్వామి అమ్మవారి దర్శనార్థం ఆలయానికి వచ్చిన భక్తులకి ఆశీస్సులు అందించారు. కోట గ్రామాన్ని సుభిక్షంగా చూసుకుంటున్న గ్రామ దేవత కోటమ్మ అమ్మవారిని గ్రామస్థులు చక్కగా చూసుకోవాలని గ్రామానికి మంచిరోజులు రాబోతున్నట్లు చెప్పారు.

## శ్రీషిరిడి సాయి మందిరం హుండీ ఆదాయం రూ.6.50 లక్షలు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** కొంకా వీధిలోని వెలిసిన శ్రీషిరిడీ సాయిబాబా మందిరం హుండీ లెక్కింపు ద్వారా రూ. 6.50,380లు ఆదాయం లభించినట్లు శ్రీషిరిడీ సాయిబాబా సేవా సమాజ్ ప్రతినిధులు మబ్బు దేవనారాయణరెడ్డి, కుడితి సుబ్రమణ్యం తెలిపారు. ఈమేరకు బుధవారం సాయి మందిరంలో చేపట్టిన హుండీ లెక్కింపు కార్యక్రమానికి సప్తగిరి గ్రామీణ బ్యాంక్, పోలీసులు, సేవా సమాజ్ ప్రతినిధుల సమక్షంలో భక్తులు హుండీ లెక్కింపు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సేవా సమాజ్ సభ్యులు బాలకృష్ణ, దుర్గం శ్రీనివాస్, మర్దం శివ, సి.రమేస్, పి.రాజామణి అమ్మ, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా చీమనపల్లిలో గంగమ్మ ఆలయ కుంభాభిషేకం

**శాంతిపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చీమనపల్లి వద్ద నూతనంగా నిర్మించిన గంగమ్మ దేవస్థాన కుంభాభిషేకాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుప్పం నియోజకవర్గంలోని పలువురు ముఖ్య టిడిపి నేతలు నాయకులు ఆలయ కుంభాభిషేకం లో పాల్గొని అమ్మవారికి పూజా కార్యక్రమం నిర్వహించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బాధ్యులు బాధ్యులు పి ఎస్ మునిరత్నం, చంద్రబాబు నాయుడు వ్యక్తిగత కార్యదర్శి మనోహర్, సత్యేంద్ర శేఖర్, గోపీనాథ్, డాక్టర్ వెంకటేష్, చెక్కునథం మణి, కర్లగట్ట టిడిపి పార్టీ ప్రెసిడెంట్ గిరిధర్ మరియు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒకే దేశం ఒకే ఎన్నికపై బిజెపి నేత కోలా ఆనంద్ హర్షం

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ఒకే దేశం - ఒకే ఎన్నిక'పై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీ నివేదికను కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలపడంపై బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ హర్షం వ్యక్తం చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే దేశం %-% ఒకే ఎన్నిక'పై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీ నివేదికను కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలపడం బిజెపి నాయకులుగా హర్షం వ్యక్తం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం వన్ నేషన్ %-% వన్ ఎలక్షన్‌కు పచ్చజెండా ఊపింది. త్వరలో జరుగనున్న పార్లమెంట్ శీతాకాల%శీ% సమావేశాల్లో ఇందుకు సంబంధించిన బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబోతున్నది. ఒకే దేశం ఒకే ఎన్నిక విధానంతో దేశమంతా ఒకే పర్యాయం ఎన్నికలు జరిగి దేశం అభివృద్ధి చెందడానికి దోహదపడుతుందని కేంద్రం ప్రవేశపెట్టిన ఈ నివేదికను ఇతర పార్టీలందరూ స్వాగతించాలని కోరారు. దేశమంతా ఒకే పర్యాయం ఎన్నికలు జరిగితే, ప్రజా ప్రతినిధులు పరిపాలన కొనసాగించడానికి వీలుగా ఉంటుందని, తద్వారా ప్రజా సంక్షేమ పథకాలతో దేశాన్ని సుపరిపాలన అందించవచ్చని ఇంతటి గొప్ప ఆలోచనలు కేంద్రం ఆమోదించడానికి బిజెపి నాయకులగా తాముహర్షం వ్యక్తం చేస్తున్నామని తెలియజేశారు.

## కోటమ్మ అమ్మవారి ఆలయంలో పౌర్ణమి హెూమాలు, పూజలు



**కోట/వాకాడు మేజర్ న్యూస్ :** కోటమ్మ అమ్మవారి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక హెూమాలు, పూజలు కోట గ్రామంలో ని గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ కోటమ్మ అమ్మవారి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా బుధవారం ఆలయ ధర్మకర్త నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక హెూమాలు , పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతీనెల పౌర్ణమి రోజున ఆలయంలో ధర్మకర్త జగన్మోహన్ రెడ్డి - లక్ష్మీ కవితమ్మ దంపతుల సమక్షంలో చేపట్టిన ఈ హెూమాలలో భాగంగా భాద్రపద పౌర్ణమికి శ్రీ లలితా హెూమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి చెన్నైకు చెందిన నాగలాపురం గిరిధర్ రెడ్డి- మహేశ్వరమ్మ ఉభయకర్త గా వ్యవహరించనున్నారు. ఉదయం 8 గంటల నుంచి వేద పండితులు కొండాపురం సుధాకర్ స్వామి వారి అర్చకబృందం మంత్రోచ్చారణతో విగ్రహాలకు పూలు, నువ్వులు, గంధం, పసుపు సమర్పించి, నెయ్యి దీపాలను వెలిగించి పూజలు చేయడంతో పాటు శ్రీలక్ష్మీ గణపతి హెూమం, నవగ్రహ హెూమం, పరివార దేవతా హెూమం, పూర్ణాహుతి హెూమాలను శ్రీ కోటమ్మ తల్లి అమ్మవారి ఆజ్ఞతో అత్యంత వైభవంగా జరిపించారు. ఈ కార్యక్రమాన్ని భక్తులు అధిక సంఖ్యలో హాజరై హెూమాల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు రామలింగారెడ్డి, దువ్వూరు మధుసూదన్ రెడ్డి, వాకా విజయభాస్కర్ రెడ్డి, రమేష్, శ్రీ షిరిడి సాయి అక్షయ సేవాసమితి అధ్యక్షులు అల్లం రమణయ్య, ఆవుల సుబ్బయ్య, వెంపులూరు బాబురారు, పన్నగ సాయి, శ్రీరాం సుధాకర్, ఆలయ పూజారులు పాల్గొన్నారు.

## ఘనంగా గుణశేఖర్ నాయుడు 9వ వర్ధంతి



**పలమనేరు మేజర్ న్యూస్ :** పలమనేరు బలిజ అభ్యుదయ సేవా సంఘం (బాస్) వ్యవస్థాపక అధ్యక్షులు, తిరుపతి గంగమ్మ గుడి పునర్నిర్మాణ ధర్మకర్త స్వర్గీయ జిల్లేడు గుణశేఖర్ నాయుడు గారి 9 వ వర్ధంతి సందర్భంగా స్థానిక శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్ద ఆయన కుటుంబ సభ్యులు ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ నాయకులు జిల్లేడు అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం, చిత్రపటానికి ఘన నివాళి అర్పించడం జరిగింది.. ఈ కార్యక్రమానికి బాస్ గౌరవాధ్యక్షులు సుధాకర్ , అధ్యక్షులు వి ఎం రూపేష్ , మాజీ అధ్యక్షులు పీజేసీ బాబు, ఆకుల గజేంద్రప్రసాద్, పుష్పల వెంకటేశ్వర్లు ,కోటీశ్వరులు, శంకరప్ప ,జగదీష్, బుజ్జి, ఆదిశేషు, నాగరాజు, హరికుమార్, శబరి, మల్లికార్జున, జనార్ధన్, వెంకటరమణ, సుదర్శన్, కోటి, సుబ్బ నాగయ్య,తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అదేవిధంగా రాబోవు రోజుల్లో సంఘం గంగమ్మ గుడి అభివృద్ధికి అహర్నిశలు పనిచేస్తానని చెప్పి నఅరుణ్ కుమార్ తెలిపారు.

## రాళ్ళబూదుగూరు ఆరోగ్య కేంద్రంలో ఉచిత కంటి అద్దాలు పంపిణీ

**శాంతిపురం మేజర్ న్యూస్:** బుదువారం నాడు రాళ్ళబూదుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఉచిత కంటి అద్దాల పంపిణీ కార్యక్రమాన్ని టిడిపి నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఏస్ మణి మరియు టిడిపి నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం కుప్పం నియోజకవర్గంలో కంటి సమస్యలు పరిష్కారం కోసం ఆధ్వర్యంలో వృద్ధులకు మరియు కంటి సమస్యలు ఉన్నవారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలను పంపిణీ చేయాలని ఆదేశించారని అన్నారు. శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి కూడా ప్రభుత్వమే ఉచితంగా చేసే కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభించినట్టు తెలిపారు. గత నెల ఆగస్టు 25 వ తారీకున రాళ్ళబూదుగూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నందు కంటి పరీక్షలు నిర్వహించగా అందులో కంటి అద్దాలను సూచించిన వారికి అద్దాలను వైద్యులు నాయకులు వారికి నేడు ఉచితంగా అద్దాలను అందించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని శివకుమారి నాయకులు బసవరాజు, జయరాజు, కుమార్,మురళి,శివన్న పలువురు నాయకులు, వైద్యులు,అధికారులు పాల్గొన్నారు.



## పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

**ఓజిలి మేజర్‌న్యూస్ :** చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎంపీడీవో రజనీకాంత్, ఈఓపిఆర్డి మోహన్‌అన్నారు. స్వచ్చత హి సేవ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో రజనీకాంత్ ఈఓపిఆర్డి మోహన్‌ఆధ్వర్యం లో ఓజిలి మండలంలోని కురుగొండ గ్రామంలో బుధవారం ఉదయం శానిటేషన్ కార్యక్రమం నిర్వహించి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి నినాదాలు చేస్తూ ర్యాలీగా వెళ్లి మానహారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రత ఎంత ముఖ్యమో పరిసరాల పరిశుభ్రత అంతే ముఖ్యమని అన్నారు. పట్టణంలో అపరిశుభ్రతకు ఏ ఒక్కరూ తావు ఇవ్వకూడదున్నారు. రెండు వారాలు పాటు ఈ కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు.

-మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలి: ఈవోపీఆర్డి మోహన్

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలనిపర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని, అందుకు తమ వంతుగా మొక్కలు నాటాలని ఈఓపిఆర్డి మోహన్ అన్నారు. కురుగొండ గ్రామంలో ఆయుర్వేదం వైద్యశాలలో వైద్యాధికారిణీ మంజుల ఆధ్వర్యంలో ఈఓపిఆర్డి మోహన్ చేతుల మీదుగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఈఓపిఆర్డి మోహన్ మాట్లాడుతూ భూమిపై మానవాళి మనుగడకు ప్రకృతి సమతుల్యత ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రజినీకాంత్, ఈఓపిఆర్డి మోహన్, ఆయుర్వేదిక్ వైద్యాధికారిణి మంజుల, పంచాయతీ కార్యదర్శి రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని ఉపయోగించుకోండి

**శాంతిపురం మేజర్ న్యూస్:** బుధ వారం మండల పరిషత్తు అభివృద్ధి అధికారి కుమార్ రాళ్ళబూదుగూరు గ్రామంలో పనిచేయుచున్న కార్మికులకు పీఎం విశ్వకర్మ యోజన కార్యక్రమం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల పరిషత్తు అభివృద్ధి అధికారి మాట్లాడుతూ ఈ పథకం సంప్రదాయ చేతి వృత్తుల వారి కోసం కేంద్ర ప్రభుత్వం ఇటీవలే అందుబాటులోకి తెచ్చింది. 2023-24 నుంచి 2027-28 వరకు అయిదేళ్ల పాటు అమలులో ఉంటుంది. గురు-శిష్య వారసత్వ పరంపరను ప్రోత్సహించి, సంప్రదాయ పని ముట్లను, చేతులను ఉపయోగించి పని చేసే కళాకారుల కుటుంబ ఆధారిత వృత్తులను బలోపేతం చేయడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం. చేతి పనుల వారు, కళాకారులు చేసే ఉత్పత్తుల నాణ్యతను పెంచడం, వారిని దేశీయ, అంతర్జాతీయ మార్కెట్ తో అనుసంధానించడం ఈ పథకం వెనుకున్న మరో ముఖ్య ఉద్దేశం. ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన ద్వారా కళాకారులు, చేనేత కార్మికులకు పీఎం విశ్వకర్మ సర్టిఫికెట్ తో పాటు గుర్తింపు కార్డును అందిస్తారని, కేవలం 5 శాతం వడ్డీ తో తొలి విడత కింద రూ. 1 లక్ష వరకు, రెండో విడత కింద రూ. 2 లక్షల రుణం అందిస్తారని, ఇది ఇతర లోన్లతో పోలిస్తే చాలా తక్కువ వడ్డీ గల పథకం. దేశంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని కళాకారులు, చేతి వృత్తుల వారికి ఈ పథకం వర్తిస్తుందని, అందులో తొలుత ఈ సంప్రదాయ వృత్తులైన వడ్రంగి, స్వర్ణకారులు, కుమ్మరి, కమ్మరి, శిల్పులు, రాతి పని చేసే వారు, చెప్పులు తయారు చేసేవారు, తాపీ పని, బుట్టలు, చాపలు, చీపుర్లు, తాళ్లు అల్లేవారు, సంప్రదాయకంగా బొమ్మలు తయారు చేసేవారు, క్షురకులు, పూలదండలు చేసేవారు, లాండ్రీ, చేపల వలలు తయారు చేసేవారు అర్హులు. ఈ పథకంలో ప్రాథమిక, సంపూర్ణ స్థాయిలో ట్రైనీలకు శిక్షణా కార్యక్రమాలు ఉంటాయి. వీరికి రోజుకు 5.500 చొప్పున ఆర్థిక సహాయం అందించడం జరుగుతుండి. ఈ కార్యక్రమంలో మండల పరిషత్తు అభివృద్ధి అధికారి వారితో పాటు పంచాయతి కార్యదర్శి, సి.వనిత, సర్పంచ్ లక్ష్మీ,ఆర్.యస్.మణి,బసవరాజ్, మురళి, జయరాజు, కుమార్ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.